News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :68 | ఖమ్మం | శుక్రవారం, ఏప్రిల్ 25, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# వెంటాడుతాం.. వెన్నువిరుస్తాం..

## ఉగ్రవాదులకు కలలో కూడా ఊహించని శిక్ష విధిస్తాం

- ఉగ్రవాదులకు ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్
- పహల్గామ్‌లో ఉగ్రవాదుల పాశవిక దాడిపై నేరుగా స్పందించిన మోదీ
- బిహార్‌లో జరిగిన ఓ ప్రజా కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని
- ఉగ్రవాదులను వారు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని తీవ్ర హెచ్చరికలు



జమ్మూకశ్మీర్‌లో అమాయకుల ప్రాణాలను హరించిన ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి మరీ శిక్షిస్తామని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ముష్కరులకు, ఉగ్రవాదానికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ హంతకులు

వివరాలు 2లో..



# కాళేశ్వరంపై 400 పేజీల రిపోర్ట్

## మే రెండో వారంలో సర్కారుకు నివేదిక..

## త్వరలోనే కేసీఆర్‌ను విచారించే చాన్స్

- దాదాపు 90% నివేదిక పూర్తి
- విజిలెన్స్ రిపోర్ట్ స్టడీ చేస్తున్న కమిషన్
- ఈ నెలాఖరుతో ముగియనున్న కమిషన్ టెన్యూర్
- మరో మారు కమిషన్ గడువు పెంచనున్న ప్రభుత్వం!
- ఇంజినీర్ల అఫిడవిట్ల ఆధారంగా ప్రశ్నించే అవకాశం

వివరాలు 2లో..

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ ఫైనల్ రిపోర్టు రెండు మూడు వారాల్లో పూర్తి కానుంది. ప్రస్తుతం కమిషన్ విజిలెన్స్ రిపోర్టును స్టడీ చేస్తోంది. ఇప్పటి వరకు వివిధ కోణాల్లో ఇంజినీర్లను, నిర్మాణ సంస్థలను ప్రశ్నించి వారి వద్ద నుంచి అఫిడవిట్లను స్వీకరించిన కమిషన్ త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోపాటు అప్పటి మంత్రులు హరీశ్ రావు, ఈటల ను ప్రశ్నించే అవకాశం ఉందని తెలుస్తోంది. అక్రమాలపై విచారణ కోసం గత ఏడాది మార్చి 12న జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ ఇష్యూ.. మెట్రో ఎండీకి హైకోర్టు నోటీసులు



హైదరాబాద్ మెట్రో రైలు ఎండీకి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మెట్రో రైళ్లలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్?కు సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించి ంది. అనంతరం తదుపరి విచారణ వచ్చే


వివరాలు 2లో..

## ఉగ్ర ముప్పు హెచ్చరికలు...

# తిరుమలలో హై అలర్ట్

- పహల్గాం ఉగ్రదాడితో తిరుమలలో అప్రమత్తత
- కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికలతో భద్రత పెంపు
- అలిపిరి, ఘాట్ రోడ్లలో వాహనాల క్షుణ్ణ తనిఖీలు
- పోలీసు, విజిలెన్స్, ఆక్టోపస్ బలగాలతో మాక్ డ్రిల్
- ఆలయ పరిసరాల్లో అదనపు బలగాలతో నిరంతర నిఘా

వివరాలు 2లో..



# పాకిస్థాన్‌పై ముప్పేట దాడి

- వీసా సేవలన్నీ రద్దు చేసిన భారత్
- దౌత్యవేత్తకు సమన్లు.. నోటీసు
- అటారీ-వాఘా సరిహద్దులో తెరుచుకోని గేట్లు
- పహల్గాం ముష్కర దాడిపై దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన ఆగ్రహం
- ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని అఖిలపక్ష నేతలకు కేంద్రం హామీ
- శోకతప్త హృదయాలతో అమరులకు అంత్యక్రియలు
- భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన పాకిస్థాన్
- సిమ్లా ఒప్పందం నిలిపివేత
- తమ గగనతలంపై భారతీయ విమానాల రాకపోకల నిషేధం

వివరాలు 2లో..



# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు నోటీసులు

- మహేశ్వరం నాగారం భూదాన్ భూముల్లో అక్రమాలు జరిగాయంటూ హైకోర్టులో పిటిషన్
- ఐఏఎస్, ఐపీఎస్‌ల బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్లు అంటూ ఆరోపణలు
- వివాదాస్పద భూమిపై లావాదేవీలు నిలిపివేయాలని కోర్టు ఆదేశం
- ప్రభుత్వం, సీబీఐ, ఈడీ, ప్రతివాదులకు నోటీసులు జారీ
- తదుపరి విచారణ జూన్ 26కు వాయిదా



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం పరిధిలోని భూదాన్ భూములకు సంబంధించిన వివాదంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ భూముల్లో అక్రమాలు జరిగాయని, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్ పై న్యాయస్థానం

వివరాలు 2లో..

## కూటమి ప్రభుత్వ అప్పులు,

# సంపద సృష్టిలో స్పష్టత కొరవడిందన్న బుగ్గన



- చంద్రబాబు అనుభవం దృష్ట్యా ప్రజలు నమ్మకం ఉంచారని వ్యాఖ్య
- క్షేత్ర స్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని మండిపాటు

వివరాలు 2లో..

# పహల్గాం దారుణాన్ని దేశం మరచిపోదు

## ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా ఏరివేయాలి

## ఉగ్రదాడిలో చనిపోయిన కావలి వాసికి పవన్‌కల్యాణ్ నివాళి



'పహల్గాంలో ఉగ్రవాదులు దారుణంగా దాడికి తెగబడ్డారు. పర్యాటకులనే లక్ష్యంగా చేసుకొని కిరాతకంగా చంపేశారు. ఈ ఘోరాన్ని దేశం ఎప్పటికీ మరిచిపోదు. ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా ఏరివేయాల్సిందే'నని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. మనకు మంచితనం, కనికరం ఎక్కువయ్యా యన్నారు. కశ్మీర్‌లో ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి వాసి సోమిశెట్టి మధు

వివరాలు 2లో..

# భారతీయ ముస్లింలకు అసదుద్దీన్ ఒవైసీ పిలుపు, పాకిస్తాన్‌పై ఆగ్రహం

- పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా అసదుద్దీన్ ఒవైసీ పిలుపు
- శుక్రవారం నల్ల రిబ్బన్లతో ప్రార్థనలకు ముస్లింలకు సూచన
- ఇస్లాం శాంతికి చిహ్నం, దాడులను సహించదన్న ఒవైసీ
- రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష భేటీ
- సమావేశానికి హాజరైన ఒవైసీ, ఉగ్రవాదంపై పోరుకు మద్దతు ప్రకటన



జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిన నేపథ్యంలో, మజ్లిస్ పార్టీ అధినేత అస దుద్దీన్ ఒవైసీ స్పందించారు. ఈ ఘాతుకాన్ని తీవ్రంగా ఖండిస్తూ, శుక్రవారం ప్రార్థనల సందర్భంగా

వివరాలు 2లో..

# కేసీఆర్ సభ, స్మితా సబర్వాల్ అంశంపై దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు



- కేసీఆర్ సభ విజయవంతం అవుతుందన్న దానం నాగేందర్
- కేసీఆర్‌ను చూసేందుకు ప్రజలు ఆసక్తిగా ఉన్నారని వెల్లడి
- గచ్చిబౌలి భూములపై స్మితా సబర్వాల్ ట్వీట్‌లో తప్పేం లేదని వ్యాఖ్య

వివరాలు 2లో..



# ఈ సస్పెన్షన్ తాత్కాలికమే... మళ్లీ వస్తా

- క్రమశిక్షణ పరమైన కారణాలతో దువ్వాడపై సస్పెన్షన్ వేటు
- ఇటీవలే సస్పెండ్ చేసిన వైసీపీ హైకమాండ్
- పార్టీ కోసం చాలా కష్టపడి పనిచేశానన్న దువ్వాడ
- రాజకీయ క్రీడలో బలైపోయానేమో అనిపిస్తోందని వెల్లడి

వివరాలు 2లో..

# పాకిస్థాన్‌పై ముప్పేట దాడి

దిల్లీ, ఇస్లామాబాద్: పహల్గాం ఉగ్ర దాడిపై అగ్గిమీద గుగ్గిలమవుతున్న భారత్.. పాక్‌పై ముప్పేట దాడికి దిగింది. బుధవారం పలు ఆంక్షలను విధిం చిన మన దేశం గురువారం మరింతగా విరుచుకుపడింది. ఉగ్రమూకలకు ఆశ్రయమిస్తున్న పాకిస్థాన్‌కు అందిస్తున్న అన్ని రకాల వీసా సేవలను నిలిపేసింది. ఆ దేశ దౌత్యవేత్తకు సమన్లు జారీ చేసింది. పాకిస్థాన్‌కు చెందిన ఎక్స్ ఖాతాలను నిలిపేసింది. ఆ దేశానికి వివిధ కారణాలతో వెళ్లిన భారతీయులు వెంటనే తిరిగిరావాలని ఆదేశించింది. పాకిస్థాన్‌కు చెందిన నటుడి చిత్రం విడుదలను ఆపేసింది. మరోవైపు పహల్గాం దాడిపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వెల్లువెత్తింది. పాక్‌కు, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసనలు పెల్లుబికాయి. బాధితులకు సంతాపసూచకంగా కొవ్వొత్తుల ర్యాలీలు జరిగాయి. తమపై ఆంక్షలు విధించిందనే అక్కసుతో భారత్‌పై పాకిస్థాన్ విషం చిమ్మింది. భారత్ అమల్లోకి తెచ్చిన అన్ని ఆంక్షలనూ తమ దేశమూ విధిస్తోందని ప్రకటించింది. కీలక సిమ్లా ఒప్పందాన్నీ నిలిపేస్తున్నామని వెల్లడించింది. తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలపై నిషేధం విధించింది. మరోవైపు ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని అఖిలపక్ష నేతలకు కేంద్రం హామీ ఇచ్చింది.

**వీసాలపై వేటు**

'పాక్ జాతీయులకు అన్ని రకాల వీసా సేవలను వెంటనే రద్దు చేస్తున్నాం. ఇప్పటికే జారీ చేసిన వీసాలు 2025 ఏప్రిల్ 27 వరకే చెల్లుబాటవుతాయి. మెడికల్ వీసాలు ఏప్రిల్ 29 వరకే చెల్లుతాయి. ఈ గడువు ముగిసేలోగా వారంతా భారత్‌ను వీడి వెళ్లిపోవాలి' అంటూ విదేశాంగశాఖ గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. వివిధ పనుల నిమిత్తం పాకిస్థాన్‌కు వెళ్లిన భారతీయులూ.. వెంటనే తిరిగి రావాలని కేంద్రం సూచించింది. వీసాల రద్దు నేపథ్యంలో భారత్‌లో ఉన్న పాక్ జాతీయులు భారత్‌ను వీడుతున్నారు.

దిల్లీలోని పాక్ దౌత్యవేత్త సాద్ అహ్మద్ వరైచ్‌కు కేంద్రం సమన్లు జారీ చేసింది. బుధవారం అర్ధరాత్రి తర్వాత వాటిని పంపింది. గురువారం ఆయనను పిలిపించి.. పాక్ మిలిటరీ అధికారులకు 'పర్సోనా నాన్ గ్రాటా (అయిష్టమైన వ్యక్తులుగా పేర్కొనే)' అధికారిక నోటీసు అందించింది.

పాకిస్థాన్‌కు సంబంధించిన ఎక్స్ అధికారిక ఖాతాను మన దేశంలో నిలిపి వేయించింది. పాకిస్థాన్ నటుడు ఫవాద్ ఖాన్ నటించిన 'అబీర్ గులాల్' చిత్రం విడుదలపై నిషేధం విధించింది.

అటారీ–వాఘా సరిహద్దును మూసివేసిన నేపథ్యంలో గురువారం రిట్రీట్ వేడుకను బీఎస్ఎఫ్ నామమాత్రంగా నిర్వహించింది. పాక్ గార్డులతో కరచాలనాన్ని రద్దు చేసింది. రిట్రీట్ సందర్భంగా సరిహద్దు గేట్లను తెరవలేదు. మిగిలిన అన్ని డ్రిల్స్‌ను యథావిధిగా నిర్వహించామని బీఎస్ఎఫ్ ఒక ప్రకటనలో వెల్లడించింది.తుది వీడ్కోలు: పహల్గాం ఉగ్ర దాడుల్లో మరణించిన 26 మందికి గురువారం వారి స్వస్థలాల్లో ఘనంగా అంత్యక్రియలు జరిగాయి. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, నేతలు హాజరై వారికి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

**విమానాలకు అంతరాయం**

పాక్ విధించిన గగనతల ఆంక్షలతో ఎయిరిండియా, ఇండిగో తదితర విమానాలకు అంతరాయం కలుగుతోంది. అవి చుట్టూ తిరిగి వెళ్లాల్సి ఉంటుంది. దీనివల్ల ఛార్జీలు పెరిగే అవకాశముంది. ఛార్జీలు 8% నుంచి 12% పెరిగే అవకాశముందని సమాచారం. ప్రయాణ సమయం 2 నుంచి 2.30 గంటలు పెరగవచ్చు.

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును గురువారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జైశంకర్ కలిసి ఉగ్ర దాడి గురించి వివరించారు.

భద్రతా వైఫల్యంపై సమగ్ర విచారణ జరపాలని మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో దిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశం కోరింది.

కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం కశ్మీర్‌కు వెళ్లనున్నారు. అనంత్‌నాగ్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఆయన పరామర్శిస్తారు.

శ్రీనగర్‌లో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. అమాయక పౌరులపై జరిగిన దాడిని ముక్తకంఠంతో ఖండిస్తూ తీర్మానం చేశారు.

కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన గురువారం దిల్లీలో అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. నిఘా విభాగం అధిపతి తపన్ డేకా, రా చీఫ్ రవి సిన్హా, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. జమ్మూ కశ్మీర్‌లోని పరిస్థితిపై వారు సమీక్ష జరిపారు.

**కేంద్రానికి అఖిలపక్షం సంపూర్ణ మద్దతు**

ఉగ్రవాదులు, ఉగ్ర శిబిరాలపై చేపట్టే ఎటువంటి నిర్ణయాత్మక చర్యలకైనా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రభుత్వానికి అఖిలపక్ష నేతలు స్పష్టం చేశారు. మరోవైపు భద్రత కోసం అన్ని రకాల చర్యలు చేపడతామని ప్రభుత్వం వెల్లడించింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో గురువారం దిల్లీలో అఖిలపక్ష సమావేశాన్ని ప్రభుత్వం నిర్వహించింది. సమావేశానంతరం అన్ని పార్టీల నేతలూ ప్రభుత్వానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సమావేశంలో ప్రతి ఒక్కరూ దాడిని ముక్తకంఠంతో ఖండించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు నోటీసులు

- మొదటి పేజి తరువాయి

విచారణ చేపట్టింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ భూములపై ఎలాంటి లావాదేవీలు జరపవద్దని స్పష్టం చేసింది. ప్రతివాదులుగా ఉన్న ప్రభుత్వంతో పాటు ఈడీ, సీబీఐ, పిటిషన్‌లో పేర్కొన్న అధికారులు, వారి కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసింది. మహేశ్ అనే వ్యక్తి ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. నాగారం గ్రామంలోని భూదాన్ భూములను కొందరు ఉన్నతాధికారులు తమ పలుకుబడిని ఉపయోగించి, చట్టవిరుద్ధంగా బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తన పిటిషన్‌లో ఆరోపించారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, వారి కుటుంబసభ్యులను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, భూదాన్ భూముల అక్రమాలపై ప్రభుత్వానికి, భూదాన్ బోర్డుకు గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ వ్యవహారంలో నిజానిజాలు తేలాలంటే సీబీఐ లేదా ఈడీ వంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని కోరారు. వాదనలు విన్న న్యాయమూర్తి, ఈ అంశంపై సమగ్ర విచారణ అవసరమని అభిప్రాయపడ్డారు. దర్యాప్తు జరిగితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వ్యాఖ్యానించారు. తక్షణమే వివాదాస్పద భూములపై ఎలాంటి క్రయవిక్రయాలు గానీ, ఇతర లావాదేవీలు గానీ చేపట్టరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను హైకోర్టు జూన్ 26వ తేదీకి వాయిదా వేసింది.

# భారతీయ ముస్లింలకు అసదుద్దీన్ ఒవైసీ పిలుపు, పాకిస్తాన్‌పై ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

ముస్లింలందరూ నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఉగ్రదాడి అంశంపై కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలోనూ ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉగ్రవాదుల హేయమైన చర్యకు నిరసనగా రేపటి (శుక్రవారం) ప్రార్థనల్లో ముస్లింలు పాల్గొనాలని, ఆ సమయంలో నల్ల రిబ్బన్లు ధరించాలని అసదుద్దీన్ ఒవైసీ కోరారు. తమ నిరసనను శాంతియుతంగా తెలియజేయాలని సూచించారు. పాకిస్తాన్ అన్ని నిబంధనలను తుంగలో తొక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం పాకిస్తాన్ మీద ఎలాంటి చర్యలు తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని పేర్కొంటూ, ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఏ మతమూ ఇలాంటి దాడులను సమర్థించదని, శాంతికి ప్రతీక అయిన ఇస్లాం మతం కూడా హింసకు, దాడులకు వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు.

**అఖిలపక్ష సమావేశంలో భాగస్వామ్యం**

పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కేంద్ర ప్రభుత్వం గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వివిధ పార్టీల అగ్ర నేతలతో పాటు అసదుద్దీన్ ఒవైసీ కూడా హాజరయ్యారు. ఈ భేటీలో ఉగ్రదాడి అనంతరం తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టే చర్యలకు తమ పార్టీ సంపూర్ణ సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా ఒవైసీ తెలియజేశారు. దేశ భద్రత విషయంలో అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# పహల్గాం దారుణాన్ని దేశం మరచిపోదు

- మొదటి పేజి తరువాయి

సూదనరావు భౌతికకాయం గురువారం స్వస్థలానికి చేరుకోగా, పవన్‌కల్యాణ్ పూలమాల వేసి నివాళులర్పించారు. సహచర మంత్రులు నాదెండ్ల మనోహర్, ఆనం రామనారాయణరెడ్డి, సత్యకుమార్‌లతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. సుమారు గంటకుపైగా వారితో మాట్లాడారు.

అనంతరం మీడియాతో పవన్ మాట్లాడుతూ 'మధుసూదనరావు కుటుంబ సభ్యుల క్షోభను చూశాను. వారి ఆవేదన వింటుంటే మనసు వికలమైంది. మాట్లాడటానికి మాటలు రావడం లేదు. ఇదే ఘటనలో చనిపోయిన విశాఖకు చెందిన చంద్రమౌళి కుటుంబసభ్యులను కూడా కలుస్తాను. తర్వాత మంగళగిరిలో మీడియాతో అన్నీ వివరంగా మాట్లాడతాన'ని పవన్ అన్నారు. 'బాధిత కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు రాలేదని, వారికి భరోసా కల్పించేందుకు వచ్చామని పవన్ అన్నారు. మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ 'పర్యాటకులను పేర్లు, మతం అడిగి చంపడం బాధాకరం. 'ఏప్రిల్ 22 దేశ చరిత్రలో ఓ చీకటి రోజు' అని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**హిందువులే లక్ష్యంగా ఉగ్రదాడి: పవన్ కల్యాణ్**

ఎంవీపీకాలనీ, జగదాంబ–న్యూస్‌టుడే: 'పహల్గాం ఘటన హిందువులను లక్ష్యంగా చేసుకున్న దాడి అని స్పష్టంగా అర్థమవుతోంది. బాధిత కుటుంబాలతో ప్రత్యక్షంగా మాట్లాడినప్పుడు కడుపు తరుక్కుపోయింది. హిందువులా? ముస్లింలా? బొట్టు ఉందా? నువ్వు కల్మా చదవగలవా? లేదా అని తెలుసుకుని మరీ ఉగ్రవాదులు పర్యాటకులను చంపారు. ఇలాంటి ఘటనలు తలెత్తినప్పుడు దేశంలోని ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా బయటకొచ్చి జాతీయ సమగ్రతకు మద్దతు తెలపాలి... ఏకతాటిపైకి వచ్చి పోరాడాలి' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గురువారం ఆయన విశాఖ జడ్పీ కూడలిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో భద్రపర్చిన చంద్రమౌళి భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం పాండురంగాపురంలోని చంద్రమౌళి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**కాల్చే ముందు రెండు సార్లు మతం అడిగారు**

'మొత్తం మూడు కుటుంబాలకు చెందిన పది మందిమి కశ్మీర్ వెళ్లాం. భోజనం తిని నా భర్తతో పాటు బయటకొచ్చాను. అక్కడ కశ్మీరీ వస్త్రాలు, శాలువాల షాపింగ్‌లో ఉన్నాం. అంతలోనే తుపాకీ పేలిన శబ్దం వచ్చింది. శాలువాలు అమ్మే వ్యక్తి మమ్మల్ని తప్పుదోవ పట్టించాడు. కశ్మీరీ వార్షికోత్సవమని చెప్పాడు. క్షణాల్లో పరిస్థితి మారిపోయింది. ఎటుచూసినా కాల్పులే జరపడంతో అంతటా నెలకొరిగిన వారే కనిపించారు. మా పక్కనున్న వ్యక్తి తన రెండేళ్ల పాపను చూపించి వేడుకున్నా కనికరించలేదు. వెంటనే నా భర్త నా చేయి పట్టుకుని, కింద పడుకుందామని చెప్పారు. అంతలో ఎవరో దగ్గరకు వస్తున్నట్టు అనిపించింది. 'హిందూ హే.. ముస్లిం హే' అని రెండుసార్లు అడిగాడు. మేమేమీ మాట్లాడలేదు. వెంటనే గన్ పేలిన చప్పుడైంది. నేను మమ్మల్ని కాదనుకున్నాం. కాసేపటికి నా శరీరమంతా తడి అయ్యింది. ఏంటని చూస్తే రక్తం! నా భర్త తల రక్తంతో నిండిపోయింది. నేను ప్రాణభయంతో పరుగు తీశాను. వారు అడిగినప్పుడు మేం ముస్లిమని చెప్పి ఉంటే, నా భర్త బతికి ఉండేవాడేమో' అని మధుసూదనరావు భార్య కామాక్షి ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. 'మా పక్కనున్న ఓ మహిళ తనను కూడా చంపేయండని అడిగితే 'మోదీకో బోలో' అంటూ అప్పటికే చనిపోయిన ఆమె భర్తను మళ్లీ కాల్చారు. ఘటన జరిగిన సమయంలో అక్కడ భద్రతా సిబ్బంది లేరు.

# వెంటాడుతాం.. వెన్నువిరుస్తాం..

- మొదటి పేజి తరువాయి

భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. అనంతరం ప్రధాని ప్రసంగిస్తూ..."ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు దేశమంతా అండగా ఉంది. ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులపై జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన దుస్సాహసం" అని పేర్కొన్నారు. 'ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది ప్రజలు విరిచేస్తారు" అని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. "మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా" అని మోదీ స్పష్టం చేశారు.

**ప్రపంచానికి సూటి సందేశం**

ప్రధాని మోదీ సాధారణంగా హిందీలో ప్రసంగిస్తుంటారు. మధుబని సభలో మాత్రం అరుదైన రీతిలో ఒక్కసారిగా తన ప్రసంగాన్ని హిందీ నుంచి ఆంగ్లంలోకి మార్చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన సందేశాన్ని ప్రపంచ దేశాలకు సూటిగా చేరవేసేందుకు ఆంగ్లంలో ప్రసంగించినట్లు తెలుస్తోంది. "ఈ రోజు బిహార్ గడ్డ నుంచి యావత్ ప్రపంచానికి ఒక విషయం స్పష్టం చేస్తున్నా. ఉగ్రవాదులను, వారికి అండగా నిలిచేవారిని భూమిపై ఎక్కడున్నా సరే వెంటాడుతాం. వారిని శిక్షించకుండా వదిలిపెట్టబోం" అని ప్రధాని మోదీ ఆంగ్లంలో పేర్కొన్నారు.

**గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి**

బిహార్‌లో రూ.13,500 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఉగ్రవాదంపై పోరులో దేశమంతా ఐక్యంగా ఉందని బిహార్ సీఎం నీతీశ్ కుమార్ తెలిపారు.

## బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ ఇష్యూ.. మెట్రో ఎండీకి హైకోర్టు నోటీసులు

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తన వ్యాఖ్యలతో మరోసారి వార్తల్లో నిలిచారు. కేసీఆర్ బహిరంగ సభ, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్మితా సబర్వాల్ చేసిన రీట్వీట్‌పై ఆయన స్పందించారు.

బీఆర్ఎస్ అధినేత సోమవారానికి వాయిదా వేసింది. కాగా, మెట్రో రైల్లో బెట్టింగ్ ఆప్ ప్రమోషన్లను సవాల్ చేస్తూ అడ్వకేట్ నాగూర్ బాబు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. చట్ట విరుద్ధంగా బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తోన్న హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ బోర్డ్ డైరెక్టర్స్?పై సీబీఐ ఎంక్వయిరీకి ఆదేశించాలని కోరారు. రోజుకి దాదాపు 5 లక్షల మంది ప్రయాణించే మెట్రో రైలులో నిబంధనలకు విరుద్ధంగా అధికారులు ఎలా ప్రమోషన్?కి అనుమతిస్తున్నారని ప్రశ్నించారు.

తెలంగాణలో గేమింగ్ యాక్ట్ 2017 అమల్లో ఉందని.. చట్టాన్ని ధిక్కరించి %ఎవీ=వా% లేదా దాని అనుబంధ సంస్థలు ఇల్లీగల్ బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేయడానికి ఎన్ని కోట్ల ముడుపులు తీసుకున్నారో ఈడీ దర్యాప్తు చేయాలని కోరారు. ఈ పిటిషన్?పై తెలంగాణ హైకోర్టు గురువారం (ఏప్రిల్ 24) విచారణ చేపట్టింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతి వాదులకు నోటీసులు జారీ చేసింది. అనంతరం కేసు విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

## కేసీఆర్ సభ, స్మితా సబర్వాల్ అంశంపై దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

కె. చంద్రశేఖరరా వు తలపెట్టిన సభ విజయవంతమవు తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూసేందుకు ప్రజలు ఆసక్తిగా ఉన్నారని, ఆయన సభకు పెద్ద సంఖ్యలో జనం హాజరవుతారని దానం అభిప్రాయపడ్డారు. గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన ట్వీట్‌ను దానం నాగేందర్ సమర్థించారు. ఆమె ట్వీట్‌లో ఎలాంటి తప్పు లేదని, ఆమె వాస్తవాన్నే పేర్కొన్నారని అన్నారు. ఆ ట్వీట్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి చేసినట్లుగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే భూముల విషయంలో సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై తీవ్రంగా స్పందించిందని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా భూముల విషయంలో పునరాలోచన చేస్తుందని దానం వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్ కొన్నిరోజుల క్రితం ఒక యూట్యూబ్ ఛానల్లో మాట్లాడుతూ కేసీఆర్‌పై ప్రశంసలు కురిపించారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని కలిగిస్తున్నాయి.మరోవైపు తెలంగాణ సాధన కోసం ఏర్పడిన బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఎల్కతుర్తి సమీపంలో దాదాపు 1,250 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణం, పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేశారు. సుమారు 40 నుంచి 50 వేల వాహనాలు వచ్చినా ఎటువంటి ఇబ్బంది లేకుండా సభా స్థలికి నలువైపులా ప్రత్యేక పార్కింగ్ జోన్లు ఏర్పాటు చేస్తున్నట్లు కేటీఆర్ ఇదివరకే తెలిపారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే వాహనాల కోసం వేర్వేరు మార్గాల్లో విస్తారమైన పార్కింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## కాళేశ్వరంపై 400 పేజీల రిపోర్ట్..

- మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేసింది. వివిధ కారణాలతో విచారణ ఆలస్యం అవుతుండటంతో ఇప్పటికే పలుసార్లు కమిషన్ గడవును పొడిగించగా ఈ నెలాఖరుతో గడువు ముగియనుంది. ఈనేపథ్యంలో మరోసారి ప్రభుత్వం కమిషన్ గడవు పొడిగించనున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం విచారణ కీలక దశకు చేరుకుంది. కమిషన్ తుది దశ విచారణను ఇవాళ ప్రారంభించింది. ఇప్పటికే అధికారులు, నిర్మాణ సంస్థలు, నిపుణులను ప్రశ్నించిన కమిషన్ దాని ఆధారంగా 400 పేజీల నివేదికను సిద్ధం చేసినట్లు తెలిసింది. దాదాపు 90 శాతం రిపోర్టు పూర్తిచేసిన కమిషన్ ఎన్‌డీఎస్ఏ ఫైనల్ రిపోర్టు కోసం ఎదురుచూస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు తది నివేదిక కోసం ఎన్డీఎస్ఏకు మరోసారి లేఖ రాసింది. ఆ నివేదిక మరో మూడు వారాల్లో వచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి ఫైనల్ రిపోర్టును అందజేయనుంది.

## ఈ సస్పెన్షన్ తాత్కాలికమే... మళ్లీ వస్తా

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను క్రమశిక్షణ పరమైన కారణాలతో వైసీపీ నుంచి సస్పెండ్ చేయడం తెలిసిందే. తన సస్పెన్షన్ పై దువ్వాడ శ్రీనివాస్ ఓ వీడియోలో స్పందించారు. ఈ నెల 22న వైసీపీ తనను సస్పెండ్ చేసిందని, ఆ మేరకు విడుదల చేసిన ప్రకటనపై తన అభిప్రాయం తెలియజేస్తున్నానని వెల్లడించారు. "వైసీపీ గురించి మాట్లాడుకునే ముందు జగన్ గారి గురించి మాట్లాడుకోవాలి. నాకు ఈ స్థాయిని, హోదాను ఇచ్చింది జగనే... అందుకు గాను ఆయనకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. పార్టీ కోసం నేను చాలా కష్టపడి పనిచేశాను... పార్టీకి గొంతుకలా మారాను... నాడు ప్రతిపక్షాల మీద గట్టిగా విరుచుకుపడ్డాను. ఎంతో కష్టపడి పనిచేసిన నన్ను... అకారణంగా, వ్యక్తిగత కారణాలు అనే కారణంతో సస్పెండ్ చేశారని తెలిసింది. నా హృదయంలో జగన్ మోహన్ రెడ్డి గారు ఎప్పటికీ నిలిచి ఉంటారు. అయితే, రాజకీయ క్రీడలో నేను బలయ్యానేమో అనిపిస్తోంది. పాతికేళ్లుగా ప్రజా జీవితంలో ఉంటూ, ప్రజాసేవనే పరమావధిగా భావించిన నేను ఎప్పుడూ పార్టీకి ద్రోహం చేయలేదు, అవినీతి చేయలేదు, లంచాలు తీసుకోలేదు, అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు, భూకబ్జాలు చేయలేదు... పార్టీ కోసమే అహర్నిశలు పనిచేశాను. తాజాగా జరిగిన పరిణామాన్ని స్వీకరిస్తున్నాను. సస్పెన్షన్ అంటే తాత్కాలిక విరామం అని అర్థం. ఈ తాత్కాలిక విరామాన్ని ప్రకటించినప్పుడు నాకొకటి గుర్తొస్తోంది. గురజాడ అప్పారావు గారు ఓ మాట చెప్పారు... విజయం కోసం విసుగును వీడి విరామమెరుగక పనిచేయండోయ్ అన్నారు... నేను కూడా ఆ విధంగానే విరామం లేకుండా పనిచేస్తాను... కష్టపడి పనిచేస్తాను... స్వతంత్రుడిగా, తటస్థుడిగా, నన్ను నమ్ముకున్న ప్రజల కోసం, నా గ్రామాల కోసం, నాపై ఆధారపడి ఉన్న కార్యకర్తల కోసం, అభిమానుల కోసం నిరంతరం మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తాను... ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. గ్రామగ్రామాల్లో ఇంటింటికీ ఈ దువ్వాడ శ్రీనివాస్ మళ్లీ వస్తాడు... అన్నింటికీ కాలమే తీర్పు చెబుతుంది. నాకు ఇంతటి గౌరవాన్ని ఇచ్చిన టెక్కలి నియోజకవర్గ ప్రజలను ఎప్పటికీ మర్చిపోను. నా ఊపిరి ఉన్నంత వరకు వారి సేవలోనే నిమగ్నమై ఉంటాను. నా సేవలు ఎక్కడ అవసరమైతే అక్కడ నేను ప్రత్యక్షంగా ఉపయోగపడతాను. ఇప్పటివరకు అవకాశం ఇచ్చిన వైసీపీ అధినేత జగన్ కు నా హృదయపూర్వక నమస్కారాలు" అంటూ దువ్వాడ శ్రీనివాస్ తన వీడియోలో పేర్కొన్నారు.

## ఉగ్ర ముప్పు హెచ్చరికలు... తిరుమలలో హై అలర్ట్

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో, ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తిరుమలలో భద్రతను అత్యంత కట్టుదిట్టం చేశారు. ఉగ్రవాదుల నుంచి ముప్పు పొంచి ఉందన్న కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల భద్రతకు ఎలాంటి లోపం రాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టారు. తిరుమలకు ప్రధాన ప్రవేశ మార్గమైన అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద భద్రతను గణనీయంగా పెంచారు. అలిపిరి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్ రోడ్లపై ప్రయాణించే వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులు, ప్రైవేటు వాహనాలతో పాటు, భక్తులు తీసుకువచ్చే లగేజీని కూడా భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఘాట్ రోడ్డు మధ్యలో కూడా తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచారు.అవాంఛనీయ సంఘటనలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంసిద్ధతలో భాగంగా పోలీసు, టీటీడీ విజిలెన్స్, ప్రత్యేక ఆక్టోపస్ బలగాలు సంయుక్తంగా ఒక మాక్ డ్రిల్‌ను నిర్వహించాయి. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, భక్తులను ఎలా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి అనే అంశాలపై ఈ డ్రిల్ సాగింది.శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆలయ మాడ వీధులు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ పరిసరాలు, ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో అదనపు భద్రతా సిబ్బందిని మోహరించారు. 24 గంటల పాటు నిరంతర నిఘా కొనసాగిస్తూ, భక్తులు ప్రశాంతంగా, ఎటువంటి ఆటంకాలు లేకుండా శ్రీవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

# ఉగ్రవాద సంస్థలను ఏరివేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టాలి.

● మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ గౌడ్ టేకుల సోమవారం గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 24.** మీడియాతో మాట్లాడుతూ. పహల్గాం ఘటన అత్యంత బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. భారత పర్యటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి సుమారు 30 మంది వరకు చంపివేయడం ఉగ్రవాదుల దుశ్చర్య క్షమించరాన్ని నేరమని తెలిపారు. కాశ్మీర్‌లో ఉగ్రవాద సంస్థలను ఏరివేసేందుకు కేంద్రం కృషి చేయాలని సూచించారు. భారతదేశంలో మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఈ ఘటనను ఉగ్రవాదులు కుట్రలు పన్నా రని అనుమానం వ్యక్తం చేశారు. భారతదేశంలో అన్ని మతాలవారు కలిసిమెలిసి ఉండడం జీర్ణించుకోలేక దేశంలో మతకల్లోలం సృష్టించేందుకు కొందరు విదేశీయులు కుట్ర పన్నారని వారిని కేంద్ర ప్రభుత్వం విడిచిపెట్టకూడదని కోరారు. భారతదేశంలో ప్రతి పౌరుడు దేశానికి ఇలాంటి సమయంలో అండగా నిలబడతాడని తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలతో ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీయలేరని పేర్కొన్నారు. పర్యటకులను హత్య చేయడం భాధకరం దీనిని కేంద్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోకూడదని ఉగ్రవాదులను అంతమొందించాలని డిమాండ్ చేశారు. ఎవరిని కుట్రలు పన్నినా భారత్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేదని మతాల మధ్య చిచ్చు పెట్టలేరని హెచ్చరించారు. దేశం లోని ప్రతి పౌరుడు అండగా నిలబడి ఐకమత్యంతో ఉండి ఉగ్రవాదులను దేశం నుండి తరిమికొట్టే వరకు వెనకడుగు వేయకూడదని పిలుపునిచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు...

## ఖబర్దార్ పాక్ ఉగ్రవాదులారా.

## సైనిక దుస్తుల్లో వచ్చి హత్యలు చేయడం పిరికిపందచర్య.

● బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 24.**
బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంగం గ్రామం.
మీడియాతో మాట్లాడుతూ "ఇది యుద్ధం కాదు%ొా% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరూపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి," అంటూ పిలుపునిచ్చారు.
"పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో,
"ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం," అని స్పష్టం చేశారు.
"ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రా వాదాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణులకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి" అని మీడియాతో అన్నారు.

## భారత ప్రజలు ఐక్యంగా నిలబడి ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టాలి.

● బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి వర్కుడు పెళ్లి గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 24.** బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి వర్కుడుపెళ్లి గ్రామం .
మీడియాతో మాట్లాడుతూ "ఇది యుద్ధం కాదు%ొా% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరూపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి," అంటూ పిలుపునిచ్చారు.
"పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో,
"ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం," అని స్పష్టం చేశారు.
"ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణులకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి" అని మీడియాతో అన్నారు.

# నిరుపేద కుటుంబానికి కే హెచ్ ఆర్ ఫౌండేషన్ నుంచి ఆర్థిక సహాయం.

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** యాదాద్రి భువనగిరి:- జిల్లా ఆత్మకూరు (యం) మండలం కోరటికల్ గ్రామంలో కోల ఉప్పలయ్య గారి తల్లి కోల లక్ష్మమ్మ అనారోగ్య కారణంగా మరణించారు వారి కుటుంబాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత %ఽ% బీఆరెఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కొప్పుల హరీదీప్ రెడ్డి గారి సహకారంతో 5000? రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం, సెక్రటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, బీఆరెస్స్ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి,కోరటికల్ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ చుంచు మల్లయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య,కట్టెకోల చిన యాదయ్య,సయ్యద్ బిక్కు,మహేశ్వరం మధుసూదన్,శ్రీరాముల క్రిష్ణహరి,కట్టేకోల



ఇస్తారి,బెజ్జరబోయిన లక్ష్మణ్,కుమ్మరికుంట్ల యాదగిరి,జోగు నరేష్ ,నరుకుడుబిందెల అంజయ్య,చుంచు నర్సయ్య,రంగు మల్లయ్య,చుంచు రాజయ్య,బొంత విగ్నేష్,కోల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఇప్పటికైనా ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పాలి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 24.** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడి త్యాగాలు చేసిన ఉద్యమకారులను గతంలో మర్చిపోయిన మాట వాస్తవమేనని కానీ వారిని గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని కెసిఆర్ 27న జరిగే ప్లీనరీలో.ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఉద్యమకారుల త్యాగాలతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఉద్యమకారులను అమరులను 10 సంవత్సరాల కాలంలో అనేక రకాలుగా అవమానాలు గురి చేశారని అలాంటి తప్పిదం మళ్లీ జరగనివ్వమని టిఆర్ఎస్ పార్టీ అధికారంలో రాగానే వెంటనే నెలరోజుల్లో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటిస్తే అధికారంలోకి వస్తుండొచ్చు అని కానీ మళ్ళీ ఆయన విర్రవీగి ఉద్యమకారుల గురించి ప్రకటన చేయకపోతే మరో 20 సంవత్సరాలు అయినా అధికారంలోకి రావడం కల. కల.లాగానే మిగిలిపోతుందని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించింది కూడా ఉద్యమకారులు అనే సంగతి గుర్తించుకోవాలని అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యం చేసినందుకు తప్పును ఒప్పుకుంటూ ఉద్యమకారులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు

# పైళ్ల మల్లారెడ్డి స్ఫూర్తితో ముందుకు సాగుదాం...



సిపిఎం.....

**సికె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 24.** మండలపరిధిలోని సుంకిశాల గ్రామంలో గురువారం రోజున అమరజీవి సుంకిశాల మాజీ సర్పంచ్ పైళ్ల మల్లారెడ్డి 19వర్ధంతి కార్యక్రమం మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యారాణిఉపేందర్ రెడ్డి,సిపిఎం శాఖ కార్యదర్శి ఈర్లపల్లి నరసింహ ల అధ్యక్షతన జరిగింది


ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి సభలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ పైళ్ల మల్లారెడ్డి తన తండ్రి పైళ్ల పద్మా రెడ్డి ఇచ్చిన రాజకీయ వారసత్వంతో చిన్నతనంలో పట్టిన ఎర్రజెండాను పట్టి తన చివరి శ్వాస వరకు నిలిపాడని గుర్తుచేశారు, గ్రామానికి సర్పంచ్ గా నీతి,నిజాయితీతో పనిచేశారని సుంకిశాల సాంఘిక సంక్షేమ సేవా సమితి పేరుతో ఎన్నారై డా,, పైళ్ల మల్లారెడ్డి ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాల, పాఠశాల భవనాలను పూర్తి చేయించడంలో కీలకంగా వ్యవహరించి విద్యా యొక్క గొప్పతనాన్ని గుర్తించిన వ్యక్తన్నారు

భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన జీవితాంతం పేదలు, కూలీలు వ్యవసాయ కార్మికులు, వివిధ తరగతుల వృత్తిదారుల సమస్యలపై నిరంతరం పని చేశారని ఆయన స్ఫూర్తితో రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై పోరాడుతూ సుంకిశాల గ్రామ అభివృద్ధిలో సిపిఎం నాయకులు కార్యకర్తలు కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, పిఎన్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కందడి సత్తిరెడ్డి వాకిటి వెంకటరెడ్డి, మండల సీనియర్ నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి, కళ్లెం సుదర్శన్ రెడ్డి,కొండే కిష్టయ్య,దుబ్బ లింగం,నాయకులు పైళ్ల చిన్న మోహన్ రెడ్డి, గుర్రం బాల్ రెడ్డి, చెరుకు జంగయ్య, పోలేపల్లి పెద్ద స్వామి,కొండే మల్లయ్య,మంగ నరసింహ, మంగ పాండు,మొగిలిపాక బొందయ్య, వద్దెమాని వెంకటయ్య,కాటేపల్లి పాండు, వెంకటేశం,మంగ ఉప్పలయ్య,బోదాసు సోములు,లతో పాటు గ్రామంలోని మల్లారెడ్డి గారి అభిమానులు సిపిఎం పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు

## సైనిక దుస్తుల్లో వచ్చి హత్యలు చేయడం పిరికిపందచర్య.

● కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బద్ధం సంజీవరెడ్డి సంఘం గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 24.** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బద్ధం సంజీవరెడ్డి సంగం గ్రామం.
మీడియాతో మాట్లాడుతూ "ఇది యుద్ధం కాదు%ొా% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరూపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి," అంటూ పిలుపునిచ్చారు.
"పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో,
"ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం," అని స్పష్టం చేశారు.
"ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రా వాదాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణులకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి" అని మీడియాతో అన్నారు.

# సాయుధ పోరాట యోధులు మాజీ సర్పంచ్ పైళ్ల మల్లారెడ్డి ఘనంగా 19వ వర్ధంతి.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 24.** వలిగొండ మండలం సుంకిశాల గ్రామంలో అమరజీవి సుంకిశాల మాజీ సర్పంచ్ పైళ్ల మల్లారెడ్డి 19వర్ధంతి కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ పైల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి,సిపిఎం శాఖ కార్యదర్శి ఈర్లపల్లి నరసింహ ల అధ్యక్షతన జరిగింది

ఈ కార్యక్రమం లో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ పైల్ల మల్లారెడ్డి తన తండ్రి పైళ్ల పద్మా రెడ్డి ఇచ్చిన రాజకీయ వారసత్వంతో చిన్నతనంలో పట్టిన ఎర్రజెండాను తన చివరి శ్వాస వరకు నిలిపాడని గ్రామానికి సర్పంచ్ గా నీతి నిజాయితీతో పనిచేశారని, సుంకిశాల సాంఘిక సంక్షేమ సేవా సమితి పేరుతో ఎన్నారై మల్లారెడ్డి ఏర్పాటు చేసిన కళాశాల పాఠశాల భవనాలను పూర్తి చేయించడంలో కీలకంగా వ్యవహరించి గొప్ప వ్యక్తని అన్నారు

భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన జీవితాంతం పేదలు, కూలీలు వ్యవసాయ కార్మికులు, వివిధ తరగతుల వృత్తిదారుల సమస్యలపై నిరంతరం పని చేశారని ఆయన స్ఫూర్తితో రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై పోరాడుతూ సుంకిశాల గ్రామ అభివృద్ధిలో సిపిఎం నాయకులు కార్యకర్తలు కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, పిఎన్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కందడి సత్తిరెడ్డి వాకిటి వెంకటరెడ్డి, మండల సీనియర్ నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి, కళ్లెం సుదర్శన్ రెడ్డి,కొండే కిష్టయ్య,దుబ్బ లింగం,నాయకులు పైళ్ల చిన్న మోహన్ రెడ్డి, గుర్రం బాల్ రెడ్డి, చెరుకు జంగయ్య, పోలేపల్లి పెద్ద స్వామి,కొండే మల్లయ్య,మంగ నరసింహ, మంగ పాండు,మొగిలిపాక బొందయ్య, వడ్డేమాని వెంకటయ్య,కాటేపల్లి పాండు, వెంకటేశం,మంగ ఉప్పలయ్య,బోదాసు సోములు,లతో పాటు గ్రామంలోని మల్లారెడ్డి గారి అభిమానులు సిపిఎం పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి..

- యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి..
- జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 24,**భద్రాద్రి కొత్తగూడెంను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించకుండా ఉండేలా కళాశాల యజమాన్యాలు, తల్లి దండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యాసంస్థల్లో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాల్లో డ్రగ్స్, గంజాయి వినియోగం వల్లే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు. గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యదార్థ సంఘటన ఆధారంగా వారి భవిష్యత్తుపై ఎటువంటి ప్రభావం చూపడుతుందో వీడియోల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలు ద్వారా అలవాటు మానిపించాలన్నారు. చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదకద్రవ్యాలను అలవాటు పడిన పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్పోస్టుల ద్వారా నిరంతరనిగా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలన్నారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా అటవీశాఖ అధికారులు జిల్లాలో 50 శాతం పైగా అటవీ భూములు ఉన్నాయని, అడవిని నమ్ముకుని ఉన్న ఆదివాసి గిరిజనులకు అభివృద్ధి చెందేలా ఇప్ప, కరక్కాయ, వెలగా, ఉసిరి మరియు చింత మొక్కలను విస్తృతంగా నాటేలా అవగాహన చేపట్టాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు మెడికల్ షాపుల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచన విధానం, ఆలోచన శక్తి నశిస్తాయన్నారు. భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు, రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో సికిల్ సెల్ ఎనీ మియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారికి రక్తం అవసరమవుతుందని, కాబట్టి పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పి శరత్, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ కరంచంద్, ఎక్సైజ్ సీఐ జానయ్య, డ్రగ్ ఇన్స్పెక్టర్ సంపత్, కొత్తగూడెం ఆర్ టి ఓ వెంకటరమణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా సీమంతాలు అన్నప్రాసనలు అక్షరాభ్యాసాలు



**తల్లాడ, ఏప్రిల్ 24 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండలం అన్నారుగూడెం -4 అంగన్వాడీ కేంద్రంలో సీమంతాలు అన్నప్రాసనలు అక్షరాభ్యాసాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐ సి డీఎస్ సూపర్వైజర్, సెక్రెటరీ, వైద్యాధికారి ఏఎన్ఎం హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకాహారం వాటి విలువలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం గురించి , చిరుధాన్యాలు పెరటి తోటలో ఆకుకూరలు ఎలా పెంచుకోవాలి ఆరోగ్య లక్ష్మి భోజనం, 1000 డేస్ ప్రాముఖ్యత కిశోర బాలికల సంరక్షణ ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి సెక్రటరీ వెంకటేశ్వర్లు ఏఎన్ఎం రాంబాయి ఆశ అంజమ్మ గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లల తల్లులు కిశోర బాలికలు గ్రామ పెద్దలు పంచాయతీ గుమ్మస్తా రమేష్ అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఏడు కేజీల గంజాయి పట్టివేత..

- ద్విచక్ర వాహనం స్వాధీనం..
- ఇద్దరి అరెస్ట్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 24,**ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి భద్రాచలం మీదుగా బజాజ్ పల్సర్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని గురువారం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం పోలీసులు పట్టుకున్నారు.

ఆంధ్ర- ఒరిస్సా బోర్డర్ నుంచి భద్రాచలం మీదుగా గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు, కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ భద్రాచలం లోని కూనవరం రోడ్డు లో తనిఖీలు చేపట్టి అక్రమ రవాణా గుర్తించి గంజాయిని తూకం వేయగా ఏడు కేజీలు ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు నిర్ధారించారు.

గంజాయి తో పాటు బజాజ్ పల్సర్ వాహనాన్ని, ఒక మొబైల్ ఫోన్ స్వాధీన పరచుకుని, ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. స్వాధీన పరచుకున్న గంజాయి విలువ రూ. 3.5 లక్షలు గా ఉంటుందని వారు తెలిపారు.

ఈ తనిఖీల్లో ఎస్.ఐ గౌతమ్ సిబ్బంది హాబీబ్ పాషా, వెంకట నారాయణ, గురవయ్య, శ్రావణి, పార్థసారథి, రమేష్ పాల్గొన్నారు.

## శ్రీ రెబ్బ మల్లికార్జున్ గారు రచించిన,చరితార్థుడు అనే పుస్తకం ఆవిష్కరణ..




**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 24.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని ఆత్మీయ భారతి సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో. కవి రచయిత పరిశోధకుడు రెబ్బ మల్లికార్జున్ గారి రచన చరితార్థుడు అనే పుస్తకావిష్కరణ ఘనంగా ఆవిష్కరణ చేసినారు, వచ్చిన వక్తలు రచయితలు కవులు మీడియా ద్వారా మాట్లాడుతూ, పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ కూరేళ్ల విఠలాచార్యులు జీవిత విశేషాలు పుస్తక ఆవిష్కరణ అంకితోత్సవం కార్యక్రమానికి వచ్చిన రచయితలు కవులు పరిశోధకులు ఇంతటి అద్భుతమైన పుస్తకాన్ని రచించిన రెబ్బ మల్లికార్జున్ ను అభినందించి చాలువతో సన్మానం చేసి కళాభివందనాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండలం నుండి కాక జిల్లా స్థాయి నుండి కవులు రచయితలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయోత్సవం చేసినారు.

## విజయ డెయిరీ కేంద్రం ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్ మరియు చైర్మన్ అమిత్ రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం జిల్లా పట్టణంలోని వి.డి.ఓ కాలనీ దగ్గర వెజిటబుల్ మార్కెట్ ప్రాంగణంలో విజయ తెలంగాణ డెయిరీ పార్లరు, చైర్మన్, గౌ.గుత్తా అమిత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ మరియు ముఖ్య అతిధిగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తనయుడు తుమ్మల యుగందర్, పువ్వాడ దుర్గాప్రసాద్, డీసీసీ ప్రెసిడెంట్ మరియు జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మరియు నన్నపూనేని నరేందర్, కార్పొరేటర్ చేతుల మీదుగా ప్రారంభించి వినియోగదారులకు అందుబాటులో నాణ్యమైన విజయ డెయిరీ పాలు, పాల ఉత్పత్తులను అందించేలా విజయ డెయిరీ పార్లరును ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలియజేయడమైనది.

అదేవిధంగా త్వరలో పట్టణ ప్రాంతంలో మరికొన్ని విజయ డెయిరీ పార్లర్లు ఏర్పాటు కానున్నాయని తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్ర విజయ డెయిరీ చైర్మన్, గౌ.గుత్తా అమిత్ రెడ్డి, డాక్టర్ తుమ్మల యుగంధర్ ఇద్దరు కలిసి ఖమ్మం డెయిరీ ప్లాంటులోని కంప్రెసర్, ప్యాకేజింగ్, కోల్డ్ రూమ్స్, బాయిలర్ ప్రాంతం పరిశీలించి ఉద్యోగులతో ప్లాంట్ గురించి అడిగి తెలుసుకున్నారు.

## గిరిజన సాంప్రదాయ వంటకాలను తనివి తీర ఆస్వాదించేలా తయారు చేయండి.

- ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 24,**ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం సందర్శనకు పర్యాటకులు వచ్చి మ్యూజియం లోని కళాఖండాలను తిలకించిన తర్వాత గిరిజన వంటకాలు తప్పనిసరిగా చవిచూస్తారని అందుకు తినుబండారాల స్టాల్స్ నిర్వాహకులు పరిశుభ్రతను పాటించి నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ నిర్వాహకులకు సూచించారు.

గురువారం తన ఛాంబర్ లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు మ్యూజియం ప్రాంగణంలో స్టాల్స్ ఏర్పాటు చేసిన నిర్వాహకులతో ఆయన తినుబండారాల తయారీ విషయంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూజియం సందర్శనకు పర్యాటకుల తాకిడి పెరుగుతున్నందున మ్యూజియం లో గిరిజన వంటకాలు మరియు వివిధ రకాల తినుబండారాల స్టాల్స్ ఏర్పాటు చేసిన నిర్వహకులు స్టాల్స్ ముందు పరిశుభ్రత పాటించి, సందర్శకులు కుటుంబ సభ్యులతో కలిసి కబుర్లు చెప్పుకుంటూ తినడానికి స్టాల్స్ ముందు కూర్చోవడాని కి సౌకర్యాలు కల్పించాలని, తినుబండారాలు తయారు చేస్తున్న సిబ్బంది చేతులకు గ్లౌజులతో పాటు, తలకి రక్షణ కవచాలు తప్పనిసరిగా ధరించాలని, తినిబండారాలను ఎం ఆర్ పి రేట్లకే పర్యాటకులకు విక్రయించాలని, పర్యాటకులు కోరిన తినుబండారాలు అధిక ధరలకు అమ్ముతున్నట్లు మా దృష్టికి వస్తే ఆ స్టాల్స్ ను తొలగించడం జరుగుతుందని అన్నారు. తినుబండారాల స్టాల్స్ వచ్చే పర్యాటకులకు స్నేహ భావంగా ఉండి వారిని మర్యాదపూర్వకంగా పలకరించి వారు అడిగిన తినుబండారాలను సకాలంలోఅందజేయాలని, స్టాల్స్ లో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని, వారు అడిగిన గిరిజన సాంప్రదాయ వంటకాలను తనివి తీర ఆస్వాదించేలా రుచికరంగా తయారు చేసి ఇవ్వాలని అన్నారు. గిరిజన వంటకాలు మరియు వివిధ తినుబండారాలు నాసిరకంగా కాకుండా నాణ్యమైన ముడి సరుకులతో తయారుచేసి, వంటకాలను పర్యాటకులకు అందించి గిరిజన మ్యూజియం యొక్క పేరు ప్రఖ్యాతులు బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా నిర్వాహకులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, గిరిజన స్టాల్స్ నిర్వాహకులు సుధారాణి, రాజేందర్, భూలక్ష్మి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెహల్గామ్ ఉగ్రదాడి అమానవీయం.

- అమాయక ప్రజలపై జరిగిన పాశవిక దాడిని ముక్తకంఠంతో ఖండించాలి.
- జమ్ము-కాశ్మీర్ ప్రజలకు భారత పౌరసమాజం అండగా ఉంటుంది.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), ఏప్రిల్ 24,**కొత్తగూడెం (రామవరం) : జమ్మూ - కాశ్మీర్ పెహల్గామ్ యాత్రికులపై ఉగ్రవాదులు జరిగిన పాశవిక, పైశాచిక దాడి, మారణహోమం అమానవీయమని, ఈ దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ కందిస్తుందని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణ పరిధిలోని రామవరం ఆటో అడ్డాలో జరిగిన కార్మికుల సమావేశం సందర్భంగా ఉగ్రదాడిలో మృతి చెందినవారికి నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశపౌరులపై కాల్పులు జరిపి హత్య చేయడం అనాగరిక చర్యని ఈ దాడిని యావత్ భారత పౌరసమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఉగ్రవాదులు కేవలం హిందువులని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపడం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకేనని స్పష్టమవుతోందని, ఇది ముమ్మాటికీ పిరికిపంద ఛెర్యేనని స్పష్టం చేశారు. హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రేపి దేశ సమైక్యతను దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఇలాంటి దుచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో కొందరు హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పబ్బంగడుపుకుంటుంటే ఉగ్రవాదులు దాన్ని ఆసరాగా చేసుకొని మత చిచ్చు పెడుతున్నారన్నారు. కొద్ది రోజులక్రితం పాక్ ఆర్మిచిఎఫ్ అదేవిధంగా ఉగ్ర లష్కరే తోయిబా చీఫ్ కమాండర్ పరోక్షంగా హెచ్చరించినా కేంద్రం నిర్లక్ష్యం చేయడంవల్ల ఉగ్రదాడి జరిగిందని ఆరోపించారు. జరిగిన ఉగ్రదాడి ఇంటిలిజెన్స్ వైఫల్యమా, భద్రతా సిబ్బంది నిర్లక్ష్యమా కేంద్రమే తేల్చుకొని భవిష్యత్తు లో ఇలాంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీ చెర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, డిమాండ్లు, మేడే ఉత్సవాలపై చర్చించారు. సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కంచర్ల జమలయ్య, మర్రి కృష్ణ, జలీల్, శ్రీనివాస్, హాబీబి, రాఫ్ఫ్య, ఆనందరావు, జంజర్ల శివ, బాషా, నాగుల్ మీరా, గుబ్బల శ్రీను, యూసుఫ్, జానీ, రవీందర్, సలీం, జిలాని, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఖబర్దార్ పాక్ ఉగ్రవాదులారా.

- సైనిక దుస్తుల్లో వచ్చి హత్యలు చేయడం పిరికిపందచర్య.
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి మొగిలి పాక గ్రామం.



**సి కె న్యూస్ న్యూస్ వలిగొండ మండలం ఏప్రిల్ 24.** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి మొగిలి పాక గ్రామం . మీడియాతో మాట్లాడుతూ "ఇది యుద్ధం కాదు%ొ% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరూపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి," అంటూ పిలుపునిచ్చారు.

"పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో,

"ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం," అని స్పష్టం చేశారు.

"ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రా వాదాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలిసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణులకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి" అని మీడియాతో అన్నారు.

# మెడికల్ ఇన్వాలిడేషన్, మరణించిన కార్మికుల వారసులకు కారుణ్య నియామక పత్రాల అందజేత.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 24,**సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ మరియు మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు తేదీ:24.04.2025 (గురువారం)న కొత్తగూడెం ఏరియా జీఎం ఎం.షాలేం రాజు కారుణ్య నియామక పత్రాల అందజేశారు.

ఈ సందర్భంగా జీఎం మన సంస్థ సి, ఎండి ఆదేశాల మేరకు 2018 సంవత్సరము నుండి కారుణ్య నియామకాలను జరుగుతున్నవి ప్రస్తుతం ఈ నెలలో "09" మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన ఈ అవకాశాన్ని శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని రానున్న కాలంలో వారి విద్యార్హత కు తగిన స్థాయిలో ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు. కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన అప్పటి నుండి ఈరోజు వరకు కొత్తగూడెం ఏరియాలో 647 మందికి కారుణ్య నియామక పత్రాలు అందచేశామని వారు కంపనిలో బదిలీ వర్కర్ లాగ నియమకాము అయ్యి కంపనీ నిర్వహించిన అంతర్గత పరీక్షలలో అర్హత సాధించిన వారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టులలో పని చేస్తున్నారని అన్నారు మరీ ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగమును పొందిన వారసులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞులై ఉండాలన్నారు.



ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జీఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ గౌస్, ఎస్ఓటు జీఎం జి.వి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు, ఎజిఎం(ఫైనాన్స్) కే. హన సుమలత, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎం. మురళి, యూనియన్ ప్రతినిధులు, ఇతర సిబ్బంది మరియు ఉద్యోగ నియామక పత్రాలు అందుకొనుట కొరకు వచ్చిన అభ్యర్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కారుణ్య అనధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ గోళ్ల భూపతి రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 24,**భద్రాద్రి లో నిర్వహింప బడుచున్న కారుణ్య అనాధ ఆశ్రమం లో ఆశ్రయం పొంది విద్య నభ్యసిస్తున్న చిన్నారులకు స్వీట్ , పుస్తకాలు,పెన్నులు,మరియు నిత్యవసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ భద్రాద్రి లో ఉన్న ఆశ్రమాలకు స్వచ్ఛంద సంస్థలకు తనవంతు గా సహాయం అందించడం నా బాధ్యత, మనం ఎంత ఎత్తు కు ఎదిగాము అనేది కాదు ఎంతమందికి పేదవారికి సహాయం అందించాము అనేది ముఖ్యం. ఇదే విధంగా భద్రాద్రి వాసుల కు పర్యావరణం పై కూడా అవగాహన కల్పిస్తూ మొక్కల పెంపకం వాటి అవశ్యకత మొదలగు విషయాలను ఎవరు అడిగినా కాదనకుండా అందించడం నా బాధ్యత గా తీసుకుని భద్రాద్రి ని హరిత భద్రాద్రిగా తీర్చి దిద్దాలని నేను చేస్తున్న ఈ కృషికి అందరి సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నాను. అదేవిధంగా మొక్కలకు ఎవరైనా హాని తలపెడతే వారిని వదిలే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా తెలియ చేసారు. ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ గోళ్ల భూపతి రావు గారు సేవాతత్పరులని అనాధ పిల్లలకు చేయూత అందించాలని వారి అభిమతం గొప్పదని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మంజుల రాణి ఆశ్రమ నిర్వాహకులు సునీల్, కుమారి రమ్య మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో సండ్రుగు కుటుంబం



**ఏప్రిల్ 24 (సి కె న్యూస్) చేగుంట** .:చేగుంట మండల కేంద్రంలో ఇటీవల ప్రమాదవశాత్తు చెరువు లో పడి మృతి చెందిన గోరెంట్ల వెంకటేశం కుటుంబాని సండ్రుగు సతీష్, వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల అనుసారంగా చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన సండ్రుగు సతీష్, అ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయంగా 5000 వేల రూపాయలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సేవదాత, సండ్రుగు శ్రీకాంత్, మేకల రవి,శ్రీనివాస్,యశ్వంత్,వెంకటేష్,సాయికుమార్,భాస్కర్,సతీష్,ఫణి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం.

- పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 24,**భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి వారి మహోత్సవం సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని, వారి చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు.

పేషెంట్లకు, వారి కుటుంబ సభ్యులు అన్నదానం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

## సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు అధికారికంగా 67 టీఎంసీల కేటాయింపు

- సీతమ్మ సాగర్ బ్యారేజీ నిర్మాణానికి సాంకేతిక అనుమతులు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**సికె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం జిల్లాలోని సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు 67 టీఎంసీలు కేటాయిస్తూ కేంద్రం అధికారికంగా నిర్ణయం తీసుకుందని, దాంతోపాటు సీతమ్మ సాగర్ బ్యారేజ్ నిర్మాణానికి సాంకేతిక అనుమతులు మంజూరు చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గురువారం ఈమెరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం ద్వారా ఖమ్మం జిల్లాలోని వేల ఎకరాల బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఈ కార్యక్రమాన్ని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కేంద్రానికి స్పష్టమైన సమాచారం ఇప్పించి, వారిని ఒప్పించి అధికారిక అనుమతులు సాధించారని ప్రకటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి ఉత్తం ను అభినందించారు. మంత్రి ఉత్తం ప్రయత్నం ద్వారా భవిష్యత్తులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున బీడు భూములు సాగు చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది అని డిప్యూటీ సీఎం తెలిపారు. దశాబ్దాల తరువాత రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం మూలంగా అధికారిక అనుమతులు సాధించడం అభినందనీయం అన్నారు.

## గెలుపు, ఓటములను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలి.

**రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, సొసైటీ చైర్మన్ కొత్వాల.**

**దంతెలబోర క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన కొత్వాల.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 24,**క్రీడాకారులు గెలుపు, ఓటములను స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని దంతెలబోర గ్రామంలో నాలుగు మండలాల స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. గత 20 రోజులుగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా దంతెలబోర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో పాల్వంచ, బూర్గంపాడు, ములకలపల్లి, కుక్కునూరు మండలాల క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు. చివరి రోజు గురువారం ఫైనల్ పోటీలను కొత్వాల ప్రారంభించారు. అనంతరం మొదటి బహుమతి గెలుచుకున్న బూర్గంపాడు మండలం జట్టుకు 25 వేల రూపాయల నగదు, రెండవ బహుమతి గెలుచుకున్న ములకలపల్లి మండలం జట్టుకు 15 వేల రూపాయల నగదు తోపాటు షీల్డులను కొత్వాల బహుకరించారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు అందుతాయని, గ్రామా స్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని అన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభతో గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దంతెలబోర యూత్ నాయకులు పోలెబోయిన నాగరాజు, పోలెబోయిన కిరణ్, కొండబోయిన సతీష్, సొసైటీ, పెద్దమ్మతల్లి పాలకవర్గం డైరెక్టర్లు చౌగాని పాపారావు, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం.

- రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి.
- భద్రచాలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 24,**రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని భద్రాచలం అసిస్టెంటు సూపరింటెండెంటు విక్రాంత్ సింగ్ అన్నారు. గురువారం భద్రాచలం లో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ శ్రీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్ మాట్లాడుతూ ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా సికిల్ సెల్ ఎనిమియా వ్యాధితో బాధపడుతున్న 357వ సారి రక్తం ఎక్కించుకుంటున్న టి. సంపత్, 285వ సారి రక్తం ఎక్కించుకుంటున్న జి. ఇందు, 369వ సారి రక్తం ఎక్కించుకుంటున్న ఎన్.శివ కుమారి, 272వ సారి రక్తం ఎక్కించుకుంటున్న క్రాంతి కిరణ్ లకు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ తరపున బట్టలు మరియు పోషకాహారం అందించినారు.

అనంతరం ఐఆర్సిఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలో సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా వ్యాధి ఎక్కువగా ఉన్నది. 20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సిన ఆవశ్యకత కొంత మందికి ఉందని, తెలుపుతూ రక్తదాన శిబిరాలను రెగ్యులర్గా నిర్వహించేందుకు సహకారం అందించాలని కోరగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ సుముఖత వ్యక్తం చేసినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కో–ఆర్డినేటర్ డాఎం ఎస్.ఎల్.కాంతారావు, తిప్పిన సిద్దులు, డా? ఎ.చంద్ర ప్రసాద్, రొటేరియన్ అబ్రహం, వై. సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, పల్లంటి దేశప్ప, డా? వై. భాను ప్రసాద్, జి. భూపతిరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదం నశించాలి కాశ్మీర్ మరణ కాండను ఖండిస్తున్నాం...

**ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కొత్తగూడెం జేఏసీ.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 24,**కొత్తగూడెం: ఉర్దూఘర్ జమ్మూ కాశ్మీర్ పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిలో మృతి చెందిన సంఘటన దేశం మొత్తం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైందని మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం కొన్ని నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. దేశ ఐక్యత శాంతి పరిరక్షణ ముఖ్యమని ఉగ్ర మూకలను కఠినంగా శిక్షించాలని దేశంలో ఉగ్రవాదాన్ని అణిచివేయాలని రేపు 25 న శుక్రవారం నాడు అన్ని మసీదులలో పహాల్గం ఉగ్రదాడుల్లో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రత్యేక ప్రార్థనలు జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నయీమ్ ఖురేషి, అబ్దుల్ రబ్, ఏ డబ్ల్యు ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, ఆబిద్ హుస్సేన్, షరీఫ్ భాయ్, సయ్యద్ అన్వర్ అలీ, బాబు జానీ ఖాన్, రామవరం మస్జిద్ అధ్యక్షులు, అంకుష్, ఉస్మాన్, షమీయుద్దీన్, ఎండి జమాల్,ఖాజా ఉస్మాన్, హమీద్, తదితరులు పాల్గొన్నారు.



### పురుషోత్తపట్నం ముత్యాలమ్మ దేవాలయానికి గొంగడి త్రిష 2 లక్షలు వితరణ



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 24,**పురుషోత్త పట్న గ్రామంలో గ్రామదేవతల ఆలయాల పునర్ వ్యవస్థీకరణ లో భాగంగా ముత్యాలమ్మ తల్లి ఆలయానికి 2 లక్షల రూపాయలను వితరణగా ఇవ్వడం జరిగింది. గొంగడి త్రిష తన తాతగారైన కేతిరెడ్డి గురువారెడ్డి పేరు మీద ముత్యాలమ్మ గుడి ఉన్నది కావున వాళ్ల తాత పేరు నిలబడటం కోసం తన తండ్రి గొంగడి రామిరెడ్డి గారి సహాయంతో తన అన్న గొంగడి వెంకటరామిరెడ్డి చేతుల మీదగా ముత్యాలమ్మ దేవాలయం ఎదురుగా ఊరి పెద్దలకి 2 లక్షల రూపాయలను అందజేశారు. ... క్రికెట్ రంగం లో అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రక్యాతులు తెచ్చుకున్నా సొంత ఊరు పట్ల తనకు ఉన్న అభిమానానికి పురుషోత్తపట్నం గ్రామ ప్రజలు... పురప్రముఖులు ఈ సందర్భంగా గొంగడి త్రిష ను,తండ్రి గొంగడి రామిరెడ్డి ని అభినందించారు. పురుషోత్తపట్నంలోని గ్రామదేవతల ఆలయాల పునర్వ్యవస్థీకరణలో సంప్రోక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సంరక్షణ కార్యక్రమంలో పురుషోత్తపట్నం లోని గుడి కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, పురుషోత్తపట్నం గ్రామస్తులు పాల్గొన్నారు.

### మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలి.

- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 24,**మహిళలు అన్నీ రంగాల్లో రాణించి, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని రాహుల్ గాంధీ నగర్ లో గురువారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ లో కొత్వాల మహిళా సోదరీమణులతో ముచ్చటించారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మహిళలు కష్టించే తత్వం మరెవ్వరికీ సాధ్యం కాదన్నారు. అన్నీ వర్గాల ప్రజలు మహిళలకు సంపూర్ణ మద్దతు, సహకారం అందించి సమాజ అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏ డి ఈ వై వెంకటేశ్వర్లు, వేణు, గజ్జి శ్రీను, రాంబాబు, నర్సింహారావు, శ్రీలత, మహిళలులి, పాల్గొన్నారు.

# మేడే సాక్షిగా సమస్యల పరిస్కారంకో ప్రతినబూనుదాం.

- సింగరేణి పరిరక్షణకు కార్మికవర్గం ఒక్కటవ్వాలి.
- బొగ్గుగనులు, కార్మిక క్షేత్రాల్లో మేడేను ఘనంగా నిర్వహించాలి.
- వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, జి వీరాస్వామి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 24,**కొత్తగూడెం : ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే సాక్షిగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారంకోసం, కార్మికుల హక్కుల పరిరక్షణకోసం పోరాడతామని ప్రతినబూనాల్సిన అవసరం ఏర్పడిందని, భవిష్యత్తులో జరుగబోయే పోరాటాలకు కార్మికవర్గం సిద్ధంగా ఉండాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్రకమిటీ కార్యదర్శి వంగవెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వీరాస్వామి పిలుపునిచ్చారు. 139వ మేడే సందర్బంగా యూనియన్ ప్రచురించిన డిమాండ్ల గోడ ప్రతిని గురువారం ఏఐటీయూసీ కార్యాలయం శేషగిరిభవంలో విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నూతన బొగ్గుగనుల ప్రారంభించాల్సిన అవసరం ఉందని, బొగ్గు వెలికితీత పనుల్లో ప్రేవేటి కార్మికులను నియమించే విధానాన్ని యూనియన్ వ్యతిరేకిస్తుందన్నారు. సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల సవరణ, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 40వేల కోట్లను తక్షణమే తిరిగి సంస్థకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో మేడేను జరపాలని, బొగ్గుగనుల, ఉపరితల విభాగాల్లో మేడే జెండాలను ఆవిష్కరించాలను కోరారు. సమావేశంలో నాయకులు ఎస్వి రమణమూర్తి, మల్లయ్య, రాజేశ్వరరావు, మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూనె గింజల సాగు ను ప్రోత్సహించాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 24,** జిల్లాలో నూనె గింజల సాగును ప్రోత్సహించి సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం నూనె గింజల మిషన్ జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 -26 ఆర్థిక సంవత్సరంలో నూనె గింజలు అయినటువంటి వేరుశనగ, సన్ఫ్లవర్, నువ్వులు తదితర సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో నూనె గింజల సాగు విస్తీర్ణం పెంచి అధిక దిగుబడులు సాధించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చందేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నూనె గింజల సాగును పెంచడం ద్వారా రైతుల ఆదాయం కూడా పెరుగుతుందన్నారు.నూనె గింజల సాగును ఇతర పంటల సాగుతో మార్పిడి చేయటం ద్వారా భూమి సారవంతం చేయవచ్చు దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇతర పంటలతో పోలిస్తే నూనె గింజల సాగులో నీరు, ఎరువులు వాడటం తక్కువ మోతాదులో ఉంటుంద ని దీని ద్వారా రైతులు అధిక లాభాలు సాధించవచ్చు అన్నారు. నూనె గింజల సాగు వ్యయం తక్కువ ఉండటంతో పాటు, చీడ పీడల బెడద తక్కువగా ఉంటుందని కాబట్టి నూనె గింజల సాగు అన్నదాతలకు అన్ని విధాలుగా లాభదాయకమని, పంటల మార్పిడి కింద అందరూ ఈ పంటలు సాగు చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమాసం వేషంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్ బాబు, కెవికె శాస్త్రవేత్త నారాయణమ్మ,లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రజలు ఐక్యంగా నిలబడి ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టాలి.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ నర్సాయిగూడెం గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 24.** కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ నరసాయిగూడెం గ్రామం.

మీడియాతో మాట్లాడుతూ "ఇది యుద్ధం కాదు%"% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరూపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి," అంటూ పిలుపునిచ్చారు.

"పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో,

"ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం," అని స్పష్టం చేశారు.

"ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణులకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి" అని మీడియాతో అన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడి తో కలిసి భర్తను హత్య చేసిన భార్య

- హత్య కేసును చేదించిన షాద్ నగర్ పోలీసులు
- ఇద్దరు అరెస్ట్ - ఒక బజాజ్ ఆటో, షికారు కత్తి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం
- విలేకరుల సమావేశంలో వివరించిన షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ సిహెచ్ రంగస్వామి సీఐ విజయ్ కుమార్
- ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలింపు





**సి కె న్యూస్ షాద్ నగర్: ఏప్రిల్ 24:**
తమ అక్రమ సంబంధానికి అడ్డు తగులుతున్నాడని సొంత భర్తనే ప్రియుడితో కలిసి దారుణంగా హత్య చేసిన సంఘటన సంచలనం రేకెత్తించింది. భర్తను హతమార్చి చివరకు తానే పోలీసులకు కనిపించడం లేదని ఫిర్యాదు చేసి పోలీసులకు సైతం ట్విస్ట్ ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎన్ సిహెచ్ రంగస్వామి తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి

ఫరూక్ నగర్ మండలం చిన్న చిల్కమర్రి గ్రామానికి చెందిన ముద్దునోళ్ల అలియాస్ ఎరుకలి మౌనిక తన భర్త ఎరుకలి యాదయ్య (32) గత ఫిబ్రవరి 19వ తేదీన కనిపించకుండా పోయాడని షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో మౌనిక ఫిర్యాదు చేసింది. పట్టణ విజయ్ కుమార్ ఎఫ్ఐఆర్ నెంబర్ 205/ 2025 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శంషాబాద్ అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, స్థానిక ఏసిపి సిహెచ్ రంగస్వామి ఆధ్వర్యంలో పట్టణ సీఐ విజయ్ కుమార్ ఎస్సైసుశీల, హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్, సిబ్బంది సువర్ణ నరేందర్ రాజేష్ కరుణాకర్ ల బృందం ఈ కేసులో విచారణ మొదలుపెట్టినట్లు ఎసిపి రంగస్వామి తెలిపారు. అయితే ఈ కేసులో ఎరుకలి మౌనికకు ఫరూక్ నగర్ మండలం కందివనం గ్రామానికి చెందిన ఎరుకలి అశోక్ (ఆటో డ్రైవర్) తో అక్రమ సంబంధం సాగుతోంది. 8 సంవత్సరాల క్రితం ఎరుకలి మౌనికతో యాదయ్యకు వివాహం జరిగింది. మృతుడికి ఇద్దరు పిల్లలు. మృతుడు కూలి పని చేసుకుంటూ వచ్చిన డబ్బులతో మందు తాగుతూ ఇంటి అవసరాలకు డబ్బులు ఇవ్వకుండా సంసారం విషయంలో ఎరుకలి మౌనికకు తరచు గొడవ జరిగేది. చిలకమర్రి గ్రామం పక్కన గల రాఘవేంద్ర పత్తి కంపెనీలో పనికి వెళ్తున్న మౌనికకు అదే కంపెనీలో ఆటో డ్రైవర్ గా పని చేసే ఎరుకలి అశోక్ తో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త అక్రమ సంబంధానికి దారితీసిందని ఏసీపి తెలిపారు. మౌనిక భర్త యాదయ్య తరచూ కొడుతున్నాడన్న సమాచారంతో అశోక్, మౌనికలు కలిసి తమ అక్రమ సంబంధానికి అడ్డు లేకుండా చేయాలని ఉద్దేశంతో ఫిబ్రవరి 18వ తేదీన సాయంత్రం ఏడు గంటల సమయంలో అశోక్ మృతుడు యాదయ్యను తన బాబాయి యొక్క ఊరు రామంజపూర్ లో విందు ఉందని వెంట తీసుకువెళ్లాడు. యాదయ్య మౌనికలను ఆటోలో తీసుకెళ్లిన అశోక్ రాత్రి 11 గంటల సమయంలో గూడూరు గ్రామం పెద్దగట్టు తాండ దాటిన తర్వాత రోడ్డు పక్కన ఆటో నిలిపి నిర్మానుష ప్రదేశానికి తీసుకువెళ్లి బాగా మద్యం తాగించారు. బాగా మద్యం తాగిన యాదయ్య మద్యం మత్తు లోకి జారుకోగానే ఒక కత్తితో మృతుడి గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. అంతేకాకుండా తమ వెంట తెచ్చుకున్న పెట్రోల్ ను అతనిపై పోసి శవాన్ని కాల్చినట్లు ఎసిపి రంగస్వామి తెలిపారు.

నేరం జరిగాక ఇరుకలి మౌనిక అశోక్ లు పట్టణంలోని అయ్యప్ప కాలనీలో ఓ ఇల్లు అద్దెకు తీసుకొని సహజీవనం చేస్తున్నారనీ ఎసిపి పేర్కొన్నారు. వీరిపై అనుమానం వచ్చిన పోలీసులు దర్యాప్తులో భాగంగా ఏప్రిల్ 23వ తేదీన ఇరువురిని షాద్ నగర్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారించారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు తడబడి ఉన్న వాస్తవ విషయాలను ఒప్పుకున్నారు అని ఏసిపి తెలిపారు. ఈ సందర్భంగా ఎక్కడ హత్య చేసి శవాన్ని పాతిపెట్టారు అక్కడికి నేరస్తులను తీసుకువెళ్లి వాస్తవాలు తెలుసుకున్నట్లు ఏసీపి తెలిపారు.

అప్పటికే శవం పూర్తిగా ఎముకల గూడుగా మిగిలిందని సదరు ఎముకలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఒక బజాజ్ ఆటో, కత్తి ఉండు సెల్ ఫోన్లు హత్యకు ఉపయోగించిన వస్తువులను సీజ్ చేసినట్లు ఏసీపి రంగస్వామి తెలిపారు. అక్రమ సంబంధం నేపథ్యంలోనే ఎరుకలి యాదయ్యను దారుణంగా హతమార్చి చంపారని, నిందితులు నేరం ఒప్పుకోవడంతో వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు రంగస్వామి తెలిపారు. ఈ కేసులో చాకచకంగా పనిచేసిన సీఐ విజయ్ కుమార్, ఎస్సై సుశీల, హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్ సిబ్బంది సువర్ణ నరేందర్ రాజేష్ కరుణాకర్ లకు తగిన రివార్డులను ఇప్పించేందుకు పై అధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు.సమావేశంలో ఎస్ఐ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు..

# సాయి మందిరంలో అన్నదానానికి 75 వేల రూపాయలు విరాళం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 24,** భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయిబాబా వారి మందిరానికి గురువారం 75 వేల రూపాయలు విరాళాలు ఇద్దరు భక్తులు అందజేశారు. ఉదయం బాబా వారికి అభిషేకం అర్చన హారతి జరిపి స్వర్ణ ఆభరణాలు ధరింపజేశారు.

భద్రాచల వాస్తవ్యులు మల్లాది శారదా దేవి వారి కుమారుడు కోడలు మల్లాది రవీంద్రనాథ్, సుశీల బాబా ఆలయంలో జరుగు శాశ్వత అన్నదానానికి 50వేల రూపాయలు విరాళాన్ని ఆలయ అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ కు అందజేశారు. వీరితోపాటు ఉపాధ్యక్షులు-2 కొమ్మనాపల్లి వెంకటరమణ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆరోగ్యరీత్యా దాత గుడికి రాలేకపోవడంతో కమిటీ సభ్యులే వారి ఇంటికి వెళ్లి వారిని శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటో, ప్రసాదం అంద చేశారు. గురువారం బాబా ఆలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి మందరపు భాస్కర్ రావు సతీమణి బేబీ 25వేల రూపాయలు విరాళాన్ని ఆలయ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావుకు అందజేశారు.

గురువారం 1000 మంది భక్తులకు ఆలయ కమిటీ దాతలు అందించిన విరాళాలతో వెయ్యి మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మిగతా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గామ్ పర్యాటకులపై జరిగిన దాడిని ఖండిస్తూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ

- కన్యక పరమేశ్వరి దేవాలయం నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు
- షాద్ నగర్ ముఖ్య కూడలిలో పాకిస్తాన్ దిష్టిబొమ్మ దగ్ధం
- నిరసన ర్యాలీకి మద్దతు తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్న షాద్ నగర్ న్యాయవాదులు
- ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేత




**సి కే న్యూస్ షాద్ నగర్: ఏప్రిల్ 24**
హిందు ఐక్యవేదిక ఆధ్వర్యంలో చెట్ల వెంకటేష్, వి. హెచ్.పి మఠం రచ్చయ్య, నాగిళ్ల ప్రభాకర్,గూడెం రమేష్,గుడాల రమేష్,ప్యాట వంశీసల్లా మహేష్,ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ర్యాలీలో భాగంగా షాద్ నగర్ ముఖ్య కూడలి లో పాకిస్తాన్ దిష్టిబొమ్మని దగ్ధం చేశారు. నిరసన ర్యాలీలో షాద్ నగర్ కోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు. ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకున్న తర్వాత ఉగ్రవాద దాడిని ఖండిస్తూ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో పార్థసారథికి వినతిపత్రం అందజేశారు.అందే బావయ్య మాట్లాడుతూ... ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దీనికి త్వరలోనే బిజెపి తగిన బుద్ధి చెబుతుందనిఅన్నారు. పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...అమాయకుల ప్రాణాలు బలి తీసిన ఉగ్రవాదులను వదిలిపెట్టేది లేదని అక్కడే కాశ్మీర్ కి చెందిన ఒక ముస్లిం చంపొద్దు అని చెప్పిన సరే వినకుండా చంపడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అందే బాబయ్య,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,హరిభూషణ్ ,కాసోజు శివ, వంశీ,మచ్చలం మురళి,పసుపుల ప్రశాంత్,శ్రీనివాస్ చారి, బిఆర్ఎస్ నాయకులు కొందుటి నరేందర్,బచ్చలి నరసింహ,పిల్లి శేఖర్,జూపల్లి శంకర్,షాద్ నగర్ లాయర్స్ బార్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు,ప్రభాకర్ గౌడ్,మంగు మోహనరావు,మనోహర్ రెడ్డి,మణికంఠ, మాధవ్ రెడ్డి, జమల్పూర్ చందు,శేఖర్ అప్పా,భాగ్యలక్ష్మి ,విజయలక్ష్మి,వరలక్ష్మి,సేవికసమితి నాయకులురాలు,క్యామ మహేష్,రాజు, రాఘవేంద్ర, అజయ్, ఆర్కే,విజయ్, మార్వాడీ మంచ్ నాయకులు జగదీష్,కృష్ణ ,గజేందర్,రాజు,ప్రమోద్,కపిల్,ఒంప్రకాష్, భరత్,శుభమ్, పవన్, మహేందర్, వ్యాపారులు నాగిళ్ల భవానీశంకర్,పెద్ది రామ్మోహన్, నాగిళ్ల కిషోర్,దండు వాసు, మదుసూదన్ చారి,లక్ష్మి మెడికల్ షాప్ తదితరులు పాల్గొన్నారు

# పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యండి. షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో కాశ్మీర్ లోని పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని తీవ్రంగా ఖండించి,వారి ఆత్మ శాంతించాలని కోరుతూ నివాళులర్పించారు.

అనంతరం వారు మాట్లాడుతూ

దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

జమ్మూ కాశ్మీర్ పర్యటించడానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ దేశప్రజల్ని కలచివేసిందని ఇది హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి ద్వారా కాశ్మీర్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు.

కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇలాంటి చర్యలు పునవృత్తం కాకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు చెన్నయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం.....

- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు
- బోనకల్ మండల కేంద్రంలోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాలులో నిర్వహించిన భూ భారతి-కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ఖమ్మం ఆర్డీఓ లు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -24:** భూ వివాదాల పరిష్కారానికి నూతన ఆర్.ఓ.ఆర్. భూ భారతి చట్టం ఉపయోగపడుతుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు.
గురువారం బోనకల్ మండల కేంద్రంలోనీ ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావుతో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ 18 రాష్ట్రాల భూ చట్టాలు పరిశీలించి, ఎంతో మంది మేధావులు, రైతులు, అధికారుల సూచనలతో భూ భారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందని, భూ భారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు.
ధరణి చట్టంతో అనేక సమస్యలు పరిష్కారం కాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వీరి సమస్యలు పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.
అంతకుముందు ఆర్డీఓ నరసింహారావు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు.
భూ భారతి చట్టంలో రికార్డుల నిర్వహణ, సవరణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టతవస్తుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత, బోనకల్ మండల ప్రత్యేక అధికారి విజయ భాస్కర్ రెడ్డి,తహసీల్దార్ పున్న%శీ% చందర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, ఎంపిడివో రమాదేవి, ఎంఏఓ వినయ్ కుమార్, ఎన్ఎస్పీ డిఇ వెంకటేశ్వర్లు, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వర రావు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలి....


- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.
- ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.
- సీరియల్ నెంబర్ ప్రకారం రైతుల దగ్గర నుంచి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి.
- తల్లాడ మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/తల్లాడ ఏప్రిల్- 24:** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
గురువారం జిల్లా కలెక్టర్, తల్లాడ మండలంలో పర్యటించారు. కుర్నవల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం బైక్ పై ప్రయాణించి ఐకెపి ఆధ్వర్యంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిష్టర్లు, ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల లెక్కలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో స్పష్టమైన వివరాలు ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు.
నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే, కొనుగోలులో సమస్యలు సృష్టించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.
నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని , నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు.
ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని సూచించారు. రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు.
ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, తల్లాడ మండల తహసీల్దార్ సురేశ్ కుమార్, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సంగీత మరియు భరతనాట్య నృత్య వేడుకలు

**సికె న్యూస్ ప్రతినిధిజ్ ఖమ్మం, ఏప్రిల్-24:** స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం లో కైరలీ అకాడమీ వారి 9వ వార్షికోత్సవ వేడుకలు పిల్లలు, తల్లితండ్రుల సమక్షంలో ఘనంగా జరిగాయి.
ఈ కార్యక్రమంలో పిల్లలచే చేపట్టిన భరతనాట్య సంగీత కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.
ఈ కార్యక్రమము నందు హార్వెస్ట్ టెండర్ రూట్స్ స్కూల్ విద్యార్థిని చిరంజీవి రాచకొండ నిధి శ్రీ నందన చే భరతనాట్య నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచినది.



# కేశవరెడ్డి కూతురును ఆశీర్వదించిన మాజీ మంత్రి వర్యులు ఎస్ ఎన్ ఆర్...



**పెబ్బేరు మండలం ఏప్రిల్/24 (సి కే న్యూస్)** పెబ్బేరు మండలకేంద్రంలోని మాలపల్లి కి చెందిన బిఆర్ఎస్ అభిమాని ఎస్ ఎన్ ఆర్ సేన నాయకులు శిల్పాకేశవ రెడ్డిగారి కూతురు తన్విక రెడ్డి ని మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కేశవ రెడ్డి గ్రామ రాజకీయాల్లో చురుగ్గా ఉండాలని సూచినచ్చారు. మీ గ్రామం లో యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని యువతకు తెలియజేసారు. కార్యక్రమం లో మండల అధ్యక్షులు వనం రాములు బి ముఖ్య నాయకులు పెద్దింటి వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ ,బిఆర్ఎస్ గ్రామ నాయకులు అరుణ, మధు మొగులయ్య, వీరస్వామి ,ధర్మ రెడ్డి, కురుమన్న ,ఆనంద్, భరత్ కుమార్ రెడ్డి ,శేషి రెడ్డి, బీచుపల్లి, లక్ష్మయ్య ,పెద్దరంగన్న ,ఈదయ్య వేణు, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి సర్వే లో లైసెన్సుడ్ సర్వేయర్లకు ఉపాధి కల్పించాలి

-రాష్ట్ర అధ్యక్షులు జీ వరప్రసాద్ డిమాండ్ -



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** భూ భారతి సర్వే కోసం ప్రభుత్వ లైసెన్సు కలిగిన ల్యాండ్ సర్వేయర్స్ కు ఉపాధి అవకాశాలు కల్పించాలని లైసెన్స్ సర్వేయర్ నూతన కమిటీ తీర్మానం చేసింది. గురువారం ఖమ్మం అంబేద్కర్ భవనంలో జరిగిన నూతన కమిటీ సమావేశంలో భూభారతి చట్టం ఎల్ వో లైసెన్సులు కలిగిన సర్వేయర్స్ కు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ఈనెల 28న హైదరాబాదులో జరిగే లైసెన్సుడ్ సర్వేయర్స్ రాష్ట్ర స్థాయి సమావేశంలో పలు తీర్మానాలతో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్ తెలిపారు. అనంతరం నూతన కమిటీ కమిటీ ఎన్నుకున్నారు
ఉమ్మిడి ఖమ్మం జిల్లా లైసెన్స్ సర్వేయర్ నూతన జిల్లా అధ్యక్షుడిగా బొడ్డుపల్లి హరికృష్ణ,
వైస్ ప్రెసిడెంట్ :అంబటి మాధవరావు,
ప్రధాన కార్యదర్శిగా దండు భాస్కరరావు, సభ్యులుగా భద్రయ్య గుమ్మడి శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు ,హేమంత్, వీరబాబు ,రవితేజ ,కృష్ణరావు ,గోపాల చారి జగన్మోహన్ ప్రసాద్ ,నాగరాజు, వెంకటేశ్వరరావు, ఎన్నుకున్నారు.

# పాడి రైతుల సంక్షేమమే విజయ డైరీ లక్ష్యం

**పాల బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నాం**
**పాడి రైతుల సమస్యలు పరిష్కారానికి హామీ**
**తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి,సహకార సమాఖ్య లిమిటెడ్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి**

**సికే న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం పాడి రైతుల సంక్షేమమే విజయ డైరీ లక్ష్యమని,పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని
తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి,సహకార సమాఖ్య లిమిటెడ్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం ఖమ్మంలోని పొన్నెకల్ గ్రామంలో పాడి రైతుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ..విజయ డైరీ పాడి రైతుల అభివృద్ధి కోసం గేదె పాలు లీటరు కు ఐదు రూపాయలు అదనంగా పెంచిందన్నారు.త్వరలో తెలంగాణలోని అన్ని పట్టణాల్లో విజయ డైరీ పార్లర్ లు ఏర్పాటు చేస్తామని,తద్వారా నాణ్యమైన పాలు,పాల ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.పాడి రైతుల సంఘం రిజిస్ట్రేషన్ కోసం రైతులు చూపిస్తున్న చొరవను వారు అభినందించారు.పట్టణంలోని వి డీ ఓ కాలనీ లో విజయా డైరీ పార్లర్ ను కాంగ్రెస్ పార్టీ నేతలు తుమ్మల యుగంధర్,పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, దొబ్బల సౌజన్య, కార్పొరేటర్ సన్నపునేని నరేందర్ లతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఖమ్మం డైరీ ప్లాంట్ లోని కంప్రెసర్,ప్యాకేజింగ్,కోల్డ్ రూమ్స్,బాయిలింగ్ ప్రదేశాలను పరిశీలించి, ఉద్యోగులతో మాట్లాడారు.తదుపరి ఉప సంచాలకుల కార్యాలయంలో పాడి రైతుల తో సమీక్ష నిర్వహించి వారి సలహాలు, సూచనలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ ఖమ్మంలో వాసవి క్లబ్ ర్యాలీ




**సికే న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, ఏప్రిల్ 24:** కాశ్మీర్ లోని పెహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ, ఉగ్రదాడిలో మరణించిన అమాయకులైన భారతీయుల ఆత్మశాంతికై సంఘీభావంగా వాసవి క్లబ్ (డివీ 106 ఏ) ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ వి ఎన్ గోల్డెన్ కె సి జి ఎఫ్ కొత్తా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఖమ్మంలో ర్యాలీ నిర్వహించారు. నగరంలోని వాసవి క్లబ్ గవర్నర్ కార్యాలయం నుండి గాంధీ చౌక్ మీదుగా పిఎస్ఆర్ రోడ్డు వరకు ఈ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళు లు అర్పించారు. మృతుల కుటుంబాల పారు ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ గవర్నర్ కొత్త వెంకటేశ్వర్రావు జిల్లా క్యాబినెట్ గోళ్ళ రాధాకృష్ణమూర్తి గుంటుపల్లి దివాకర్ గుప్తా మాశెట్టి వరప్రసాద ఐసిఈ అధికారులు వీఎన్ కడవెండి శ్రీనివాస్, కృష్ణవేణి, మాడిశెట్టి మదన్మోహన్ కొత్తూరు రమేష్ పులిపాటి ప్రసాద్, కూర శ్రీనివాస్, వూటూరి లక్ష్మీ నరసింహరావు కొంకిమళ్ళ మృత్యుంజయరావు, బూర్లె పుల్లారావు, కడవెండి విశ్వనాథ్ గుప్తా, క్లబ్ అధ్యక్షులు పసుమర్తి రామ్మోహన్రావు బిజ్జాల విశ్వనాథం కొదుమూరి మోహన్ రావు రాయపూడి జయరాం, వేముల శశికళ,గన్నారపు వాసవి, రాయపూడి ఫణిరాజ్ రీజియన్ 3 లోని అన్ని క్లబ్బుల కార్యవర్గాలు వాసవీయన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం..

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి..**
**ఖమ్మం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**

**సికే న్యూస్ ప్రతినిధి** ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు..మొదట పెహెల్గావ్ జరిగిన దాడిలో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు..అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలని రాయల నాగేశ్వరరావు అన్నారు.. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మరియు మంత్రులు అందరూ అభివృద్ధి సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు..6 గ్యారంటీలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు..రైతును రాజును చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు,ఇందులో భాగంగానే మెజార్టీ స్థాయిలో స్థానిక సంస్థలు గెలిచి తుమ్మల గారికి కానుక ఇవ్వాలని స్పష్టం చేశారు.. గత పది ఏళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని పేర్కొన్నారు...



# రిపోర్టర్ రాజేష్ ను పరామర్శించిన జర్నలిస్ట్ కమిటీ..

**అర్థిక సహాయం అందించిన పవన్ రెడ్డి, అంజయ్య..**

**సికే న్యూస్ ప్రతినిధి కూసుమంచి, ఏప్రిల్ 24 :** కూసుమంచి మండలంలోని జర్నలిస్ట్ గా పని చేస్తున్న బోడియతండాకు చెందిన భూక్యా రాజేష్ ను కూసుమంచి మండలం జర్నలిస్ట్ కమిటీ బాధ్యులు గురువారం పరామర్శించారు. రాజేష్ ఇటీవలే కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఖమ్మం రూరల్ మండలం అరేకోడుతండాలో విశ్రాంతి తీసుకుంటున్న రాజేష్ ను కూసుమంచి మండలం జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల పవన్ రెడ్డి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. రోడ్డు ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం వారు అర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా మిత్రులకు కచ్చితంగా అండగా ఉంటామని హామినిచ్చారు. అర్థిక సహాయం అందించిన మిత్రులకు రాజేష్ , వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



# 'స్పిరిట్' సైడ్ అయ్యే ఛాన్సే లేదు..!



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో రాజాసాబ్ సినిమా చేస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమాతో పాటు సమాంతరంగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ సినిమాను రూపొందిస్తున్నారు. ఫౌజీ సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుందని తెలుస్తోంది. ఈ సమ్మర్‌లో రాజాసాబ్ విడుదల కావాల్సి ఉన్నా కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వస్తోంది. రాజాసాబ్ ఆలస్యం అయితే ఫౌజీ సినిమా ముందు వచ్చే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ రెండు సినిమాల్లో ఏది ముందు ఏది తర్వాత అనే విషయం పక్కన పెడితే ఈ రెండు సినిమాల తర్వాత స్పిరిట్ సినిమాను ప్రభాస్ చేయబోతున్నాడు. అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాల తర్వాత సందీప్ రెడ్డి వంగ చేస్తున్న సినిమా 'స్పిరిట్'. దాంతో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. స్పిరిట్ సినిమాను ఈ సమ్మర్ నుంచి మొదలు పెట్టాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతుంది. గత ఏడాది నుంచి ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేస్తున్న సందీప్ రెడ్డి వంగ ప్రస్తుతం లొకేషన్స్ వేటలో ఉన్నాడనే వార్తలు వచ్చాయి. ఒక వైపు సినిమాకు సంబంధించిన వర్క్ చకచకా జరుగుతూ ఉంటే సోషల్ మీడియాలో మాత్రం స్పిరిట్ సినిమాను పక్కకు పెట్టారు. ఆ సినిమాను మళ్లీ ఎప్పుడైనా చేయాలని నిర్ణయించుకున్నారని, సందీప్ రెడ్డి వంగ మరో హీరోతో సినిమాకు రెడీ అవుతూ ఉండగా, ప్రభాస్ తదుపరి సినిమాను ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో చేయబోతున్నాడనే వార్తలు వచ్చాయి. ప్రభాస్, సందీప్ రెడ్డి వంగ కాంబోలో సినిమా సైడ్ అయిందనే వార్తలు వస్తున్న నేపథ్యంలో యూనిట్ సభ్యులు ఆఫ్ ది రికార్డ్ క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం లొకేషన్స్ ఎంపిక జరుగుతుందని, షూటింగ్‌కి ఏర్పాట్లు జరుగుతున్నాయని వారు చెబుతున్నారు. సినిమా షూటింగ్ ప్రారంభంకు కాస్త సమయం పట్టే అవకాశం ఉంది. కానీ కచ్చితంగా సినిమాను ఆలస్యంగా అయినా మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయని ప్రకటించారు. స్పిరిట్ సినిమాలో ప్రభాస్‌ను రెండు విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రలో చూడబోతున్నామనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ప్రభాస్ చేసిన సినిమాలతో పోల్చితే స్పిరిట్ సినిమా హింస ఎక్కువ ఉంటుందని తెలుస్తోంది. యానిమల్ సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌లో భారీ వసూళ్లు సొంతం చేసుకున్న సందీప్ రెడ్డి వంగ సినిమా అనగానే అన్ని భాషల్లోనూ అంచనాలు భారీగా పెరిగాయి. ప్రభాస్, సందీప్ కాంబో మూవీ అంటే అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా సినిమా ఉంటుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. అందుకే ఈ సినిమాను ఎట్టి పరిస్థితుల్లో సైడ్ చేసే అవకాశం లేదు. ముందు ముందు కాస్త ఆలస్యం అయినా సినిమాను పట్టాలెక్కించి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ ఏడాదిలోనే సినిమాను పట్టాలెక్కించి, వచ్చే ఏడాదిలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.




స్టైలిష్ గ్రీన్ డ్రెస్‌లో సంయుక్తా మీనన్ ఆకట్టుకుంది

## చిత్రాలలో సమంత జీవితం: 'వెనక్కి వెళ్లలేను, రిస్క్ తీసుకోవాలి'



# 'ఉప్పెన' బ్యూటీకి టాలీవుడ్ సెకెండ్ ఛాన్స్!



నేచురల్ స్టార్ నాని ప్యారడైజ్ ఆన్ సెట్స్ కి వెళ్లకుండా గ్లింప్స్ తో ఏ రేంజ్ లో షేక్ చేస్తోందో తెలిసిందే. నాని మాస్ లుక్....గ్లింప్స్ తో అంచనాలు తారా స్థాయికి చేరిపోయాయి. శ్రీకాంత్ ఓదెల నాని ని ఎలా చూపిం చబోతున్నాడు? అన్న ఆసక్తి అంతకంతకు పెరిగిపోతుంది. అయితే ఇందులో హీరోయిన్ ఎవరు? అన్నది ఇంతవరకూ క్లారిటీ లేదు. ఫోకస్ అంతా నాని రోల్ వైపు ఉండటంతో ఇప్పటి వరకూ ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదు. చిత్రీకరణ మొదలవుతోన్న నేపథ్యంలో హీరోయిన్ పై ఆసక్తి మొదలైంది. ఈ నేపథ్యంలో నానికి జోడీగా చాక్లెట్ బ్యూటీ కృతిశెట్టిని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ రాసిన పాత్రకు కృతిశెట్టి పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందట. దీంతో ఆమె ఎంట్రీ దాదాపు ఖాయమైనట్లే తెలుస్తోంది. కృతిశెట్టికిది గొప్ప అవకాశమనే చెప్పాలి.%-% ఉప్పెన%-% తర్వాత అమ్మడు కొన్ని సినిమాలు చేసినా కలిసి రాలేదు.

దీంతో కోలీవుడ్ కి వెళ్లిపోయింది. అక్కడా పరిస్థితి నత్త నడకనే సాగుతోంది. టాలీవుడ్ లో ప్రయత్నాలు చేస్తున్నా రావడం లేదు. సరిగ్గా ఇలాంటి టైమ్ లో ప్యారడైజ్ లో శ్రీకాంత్ ఛాన్స్ ఇవ్వడం ఇంట్రెస్టింగ్ గా మారింది. కృతి శెట్టి మంచి పెర్ఫార్మర్ అని తొలి సినిమా 'ఉప్పెన'తోనే ప్రూవ్ చేసింది. కానీ కాలం కలిసి రాకపోవడంతో స్టార్ లీగ్ లో చేరలేకపోయింది. కానీ ఇప్పుడా సెకెండ్ ఛాన్స్ మళ్లీ వచ్చింది. భారీ హైప్ ఉన్న చిత్రంలో ఛాన్స్ అందుకున్న నేపథ్యంలో కృతి పేరు టాలీవుడ్ లో మళ్లీ మారు మ్రోగుతోంది. ఈ సినిమా లైన్ లో ఉండగా కొత్త అవకాశాలు వచ్చే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం కోలీవుడ్ లో మూడు సినిమాలు చేస్తోంది. మూడు ఆన్ సెట్స్ లో ఉన్నాయి. ఇంతలోనే టాలీవుడ్ ఛాన్స్ తలుపు తట్టింది.